ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 31 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 298 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## త్వరలో విద్యాలయాల ఆకస్మిక తనిఖీ: మంత్రి పొన్నం



## ఎఫ్ఆర్‌బీఎంను మించి.. 50 వేల కోట్ల

# అప్పు కావాలి!

-బడ్జెటేతర రుణాల కోసం సర్కారు యత్నాలు.. ప్రపంచ బ్యాంకు, జైకా, ఏడీబీతో సంప్రదింపులు
-ఇందిరమ్మ ఇళ్లు, గురుకులాలు, ఆర్ఆర్ఆర్, మూసీ.. ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల అమలుకు అప్పులే దిక్కు!
-ఇప్పటికే టీజీఐఐసీ ద్వారా రూ.10 వేల కోట్లు, హడ్కో నుంచి రూ.2 వేల కోట్ల సేకరణ
-భూములు తాకట్టు పెట్టి అప్పునకు యోచన.. గురుకులాల 25 ఎకరాలూ తనఖా పెట్టాల్సిందే!

**హైదరాబాద్, జనవరి 30 (అక్షరం న్యూస్)**

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీల మేరకు 'గ్యారెంటీ'లను పక్కాగా అమలు చేయాల్సి ఉండగా.. నెలవారీ వస్తున్న రాబడులేమో ఉద్యోగుల వేతనాలు, పింఛన్లు, రాయితీలకే సరిపోతున్నాయి! మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుమతించినదానికంటే ఒక్క పైసా రుణం ఎక్కువగా తీసుకోవడానికి వీల్లేని పరిస్థితి! ఈ నేపథ్యంలో 'ఆర్థిక బాధ్యత, ద్రవ్య నిర్వహణ (ఎఫ్ఆర్‌బీఎం)' పరిధిలోకి రాకుండా, బడ్జెట్‌కు ఆవల రుణాలు తీసుకోవాలన్నది సర్కారు సరికొత్త ఆలోచన!! రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. భూములను తాకట్టు పెట్టి, బయటి ఆర్థిక సంస్థల ద్వారా రుణాలు సేకరించే పనిలో పడింది. తక్కువ వడ్డీతో ఎక్కడ రుణం లభిస్తే అక్కడ తీసుకోవడానికి సిద్ధపడుతోంది. ఆయా ఆర్థిక సంస్థలతో




## నింగిలో విమానం, హెలికాప్టర్ ఢీ

### 18 మంది మృతి



**వాషింగ్టన్ డీసీ, జనవరి 30 (అక్షరం న్యూస్)**

అమెరికాలోని వాషింగ్టన్‌లో 60 మంది ప్రయాణికులు, నలుగురు క్రూ సిబ్బంది తో వెళ్తున్న ఓ విమానం.. మరో హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. దీంతో రెండూ పక్కనే ఉన్న పోటోమాటిక్ నదిలో కూలిపోయాయి. బుధవారం రాత్రి 8.30 గంటల సమయంలో వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్ పోర్టులో విమానం ల్యాండ్ అవుతు ండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నది. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కాగా ఇప్పటి వరకు 18 మంది మరణించారు.. మరికొందర్ని రక్షించి చికిత్స కోసం హాస్పటల్ కు తరలించారు.. సహాయ కార్యక్రమాలను అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.పీఎస్ఏ ఎయిర్‌లైన్స్‌కు చెందిన 60 మంది ప్రయాణికులు,

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆ ఇద్దరికి

# బెయిల్ మంజూరు

**హైదరాబాద్, జనవరి 30 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇద్దరికి బెయిల్ మంజూరు అయ్యింది. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయలతో కూడిన 2 షూరిటీలూ సమర్పించాలని న్యాయస్థానం షరతు విధించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సమర్పించాలని ఇద్దరికీ ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని,



## హిమాచల్ హైడ్రో ప్రాజెక్టులపై ఆసక్తి

### ఎంఓయూ కోరిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జనవరి 30 (అక్షరం న్యూస్)**

హిమాచల్ ప్రదేశ్‌లో 100 మెగావాట్లకు పైబడి సామర్థ్యం గల హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై తెలంగాణ ఆసక్తి వ్యక్తంచేసింది. ఈ మేరకు గురువారం హిమాచల్‌ప్రదేశ్ సీఎం సఖుతో డిప్యూటీ సీఎం భట్టి ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇరురాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముసాయిదాను పంపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార హిమాచల్‌ప్రదేశ్ సీఎంను కోరారు.

అధికారులపై ఉత్తమ్ ఆగ్రహం

ఎన్నిసార్లు ఆదేశించినా సొంత నియోజకవర్గంలోనే పనులు మొదలు పెట్టకపోతే ఎలా? ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటి అంటూ ఇరిగేషన్‌శాఖ అధికారులపై సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. సూర్యాపేట జిల్లాలో పలు లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత నియోజ కవర్గంలోనే పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ఎలా? అంటూ నిప్పులు చెరిగారు.



## రసాభాసగా మారిన జీహెచ్ఎంసీ

# కౌన్సిల్ సమావేశం

### సభ నుంచి బీఆర్ఎస్ సభ్యుల సస్పెండ్



## ఎస్సీ వర్గీకరణ ఆలస్యానికి

# కారణమిదే

### మందకృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్

నాగర్ కర్నూల్ జిల్లా : కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి మాలలే పెత్తనం చెలాయిస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆరోపించారు. హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీన "లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకలు" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మందకృష్ణ మాదిగ నాగర్ కర్నూల్ జిల్లాలో ఇవాళ(గురువారం) పర్యటించారు. ఈ సందర్భంగా



## బీజేపీ అభ్యర్థికి పాదాభివందనం చేసిన మోడీ

### ఢిల్లీ బహిరంగ సభలో సన్నివేశం



# ఎఫ్ఆర్బీఎంను మించి.. 50 వేల కోట్ల అప్పు కావాలి!

సంప్రదింపులు జరుపుతోంది. ప్రపంచ బ్యాంకు, జపాన్ ఇంటర్నేషనల్ కో–ఆపరేటివ్ ఏజెన్సీ(జైకా), ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ), నాబార్డు, హడ్కో వంటి సహకార బ్యాంకులు, దేశీయ వాణిజ్య బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలతో చర్చలు జరుపుతోంది.

ఇప్పటికే 'తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీజీఐఐసీ)' ద్వారా భూమిని తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్ల అప్పు తెచ్చింది. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ (ఎన్ఎసఈ) ద్వారా సెక్యూరిటీ బాండ్లను విడుదల చేసి, ఈ రుణాన్ని సేకరించింది. మూడు నుంచి పదేళ్ల కాల వ్యవధితో ఈ బాండ్లను విడుదల చేసింది. ఈ రుణ సేకరణలో ఐసీఐసీఐ బ్యాంకు మధ్యవర్తి పాత్రను పోషించగా, 'బీకాన్ ట్రస్టీషిప్ లిమిటెడ్' బాండ్ ఇన్వెస్టర్ల హక్కులకు ట్రస్టీగా నిలిచింది. ఈ అప్పు కోసం టీజీఐఐసీ, ఐసీఐసీఐ బ్యాంకు, బీకాన్ ట్రస్టీషిప్ లిమిటెడ్ మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం ప్రభుత్వం మరో రూ.2000 కోట్ల అప్పును హడ్కో నుంచి సేకరించింది. రహదారి ఉత్తర భాగం నిర్మాణం కోసం సేకరించే భూముల పరిహారంలో రాష్ట్రం తన వాటా కింద జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్హెచ్ఏఐ)కు డిపాజిట్ చేయడానికిగాను రూ.2000 కోట్లను హడ్కో నుంచి రుణంగా తీసుకుంది. ఇలా ఎఫ్ఆర్బీఎం పరిధిలోకి రాకుండా బడ్జెట్కు ఆవల రూ.12 వేల కోట్ల రుణాలను సేకరించింది.

టీజీఐఐసీ ద్వారా మరో రూ.20 వేల కోట్లు

టీజీఐఐసీ ద్వారా ఇప్పటికే రూ.10 వేల కోట్ల అప్పు తెచ్చిన ప్రభుత్వం.. అదే సంస్థ ద్వారా మరో రూ.20 వేల కోట్ల అప్పును తేవడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఈ రుణం కోసం ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి సర్వే నంబరు 25లోని 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి బదలాయించింది. ఎకరాకు రూ.75 కోట్లుగా నిర్ధారించి భూబదలాయింపు జరిపింది. ఈ భూముల్ని వివిధ ఆర్థిక సంస్థలు, బ్యాంకులకు తనఖా పెట్టి మొత్తం రూ.30 వేల కోట్ల రుణాన్ని సేకరించాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఇప్పటికే రూ.10 వేల కోట్లు సేకరించినందున మరో 20 వేల కోట్లను సేకరించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది. టీజీఐఐసీ అధికారులు పలు బ్యాంకులతో చర్చలు జరుపుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు మరో 10 వేల కోట్లు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 24లక్షల ఇళ్లను మంజూరు చేయనుంది. ఈ పథకం అమలుకు రూ.20 వేల కోట్లకు పైగా నిధులు అవసరమని గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రాథమికంగా తేల్చారు. ఇంత భారీగా నిధులను ప్రభుత్వ ఖజానా నుంచి సమకూర్చడం సాధ్యం కాదు. దీంతో హడ్కో నుంచి రుణం తీసుకోవాలని యోచిస్తోంది. మొత్తం రూ.20 వేల కోట్లను రుణంగా కాకుండా కొంత ఖజానా నుంచి సర్దుబాటు చేసి, దాదాపు రూ.10 వేల కోట్లకు పైగా అప్పు సేకరించాలని ఆలోచిస్తోంది.

యంగ్ ఇండియా గురుకులాలకూ..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని నిర్ణయించింది. వీటన్నింటికీ ఒకే చోట హాస్టల్, స్కూల్ భవనాలను సమకూర్చనుంది. యంగ్ ఇండియా సమీకృత గురుకుల విద్యాలయాల పేరిట నియోజకవర్గానికొకటి చొప్పున మొత్తం 119 భవనాలను నిర్మించాలని నిర్ణయించింది. ఒక్కో గురుకులాన్ని 25 ఎకరాల్లో నిర్మించబోతోంది. వీటి నిర్మాణ బాధ్యతలను తెలంగాణ విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీజీఈడబ్ల్యూఐడీసీ)కు అప్పగించింది. ఇప్పటికే కొడంగల్, హుజూర్నగర్, మధిర గురుకులాల నిర్మాణానికి టెండర్లు పిలిచింది. ఒక్కో గురుకుల భవనానికి రూ.200 కోట్లు అవసరమని అంచనా వేశారు. మొదటి దశ కింద 54 గురుకులాలను నిర్మించనున్నారు. వీటికి రూ.10,800 కోట్లు అవసరం. ప్రభుత్వం వద్ద ఇంత సొమ్ము లేదు. ఈ నేపథ్యంలో ఒక్కో గురుకులానికి కేటాయించిన 25 ఎకరాలను తనఖా పెట్టి రుణాలు తీసుకోవాలని యోచిస్తోంది. కనీసం రూ.5000 కోట్ల రుణం సేకరించే ఆలోచనలో ఉంది. ఇప్పటికే ఏడీబీ, జైకాలతో సంప్రదింపులు జరుపుతోంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాల కోసం మరో రూ.5000 కోట్ల రుణం తీసుకోవాలని యోచిస్తోంది. ఈ మేరకు ప్రపంచ బ్యాంకుతో వైద్య శాఖ అధికారులు చర్చలు జరుపుతున్నారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు కూడా రుణాన్ని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ ప్రాజెక్టు మొత్తానికి రూ.14,100 కోట్లు అవసరమని పురపాలక శాఖ అంచనా వేసింది. ప్రపంచ బ్యాంకు నుంచి రూ.4,100 కోట్ల రుణం తీసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి భూసేకరణ కోసం మరో రూ.3000 కోట్లను రుణంగా తీసుకోవాలని సర్కారు యోచిస్తోంది. ప్రపంచ బ్యాంకు అధికారులతో సమావేశమైన ప్రభుత్వ పెద్దలు.. మూసీ ప్రాజెక్టుతో పాటు ఆర్ఆర్ఆర్కు అవసరమైన రూ.3000 కోట్లను రుణంగా ఇవ్వాలని ప్రస్తావించారు. ప్రపంచ బ్యాంకు రుణానికి తక్కువ వడ్డీ ఉండడంతో ఎక్కువ అప్పు తీసుకునే ఆలోచనలో ఉంది. ఇలా రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల కోసం దాదాపు రూ.50 వేల కోట్ల వరకు రుణాలను సేకరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) కూడా నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.20 వేల కోట్ల రుణాలు సేకరించే ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ మేరకు రుణాల ప్రతిపాదనలను సిద్ధం చేసి, వాటిని కార్యరూపంలో పెట్టేందుకు అవసరమైన సలహాదారు–బ్యాంకు మర్చెంట్ను నియమించేందుకు టెండర్లను ఆహ్వానించింది. ప్రభుత్వ గ్యారెంటీలు ఉన్నా, లేకున్నా రుణాలు ఇప్పించాలని షరతు పెట్టింది. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత సర్కారు చేసిన అప్పుల భారాన్ని తగ్గించుకునే ప్రయత్నాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోంది. పెనుభారంగా మారిన ఈ రుణాల పునర్వ్యవస్థీకరణకు యత్నిస్తోంది.

### రసాభాసగా మారిన జీహెచ్ఎంసీ
# కౌన్సిల్ సమావేశం

**హైదరాబాద్, జనవరి 30 (అక్షరం న్యూస్)**
హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశాలు రసాభాసగా మారాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య సభలో వాగ్వాదం చోటు చేసుకుంది. సభ ప్రారంభం కాగానే బడ్జెట్పై మాట్లాడాలని మేయర్ విజయలక్ష్మి కోరారు. అయితే ప్రశ్నోత్తరాల కోసం పట్టుబట్టిన బీఆర్ఎస్ సభ్యులు మేయర్కి వ్యతిరేకంగా ఆందోళనకు దిగారు. పోడియం దగ్గరకు దూసుకెళ్లి.. పేపర్లు చించి మేయర్పైకి విసిరారు. వారిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ సభ్యులు ప్రయత్నించడంతో తీవ్ర గందరగోళం ఏర్పడింది. ఆ గందరగోళం మధ్యే జీహెచ్ఎంసీ వార్షిక బడ్జెట్ను ఆమోదిస్తున్నట్లు మేయర్ గద్వాల విజయలక్ష్మి ప్రకటించారు.

బడ్జెట్ ఆమోదం తర్వాత ప్రశ్నోత్తరాలను మేయర్ ప్రారంభించారు. ప్రశ్నోత్తరాల్లోనూ బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. మేయర్ పోడియంను చుట్టుముట్టి బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేశారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మేయర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతకీ బీఆర్ఎస్ సభ్యులు అడ్డుపడటంతో జీహెచ్ఎంసీ సెక్షన్ 89/1 ప్రకారం బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేశారు. సభ నుంచి బయటకు పంపడంతో జీహెచ్ఎంసీ ఆఫీస్ ముందు బీఆర్ఎస్ ధర్నాకు దిగింది.

ప్రజల పక్షాన మాట్లాడితే సభ నుంచి బయటకు పంపుతారా.. అంటూ బీఆర్ఎస్ సభ్యులు నిలదీశారు. రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన నడుస్తోందన్నారు ఎమ్మెల్యే వివేకానందగౌడ్. చర్చ జరగకుండా బడ్జెట్ ఆమోదించడం ప్రజాస్వామిక విధానం కాదన్నారు. సభను అడ్డుకోవాలనే లక్ష్యంతోనే బీఆర్ఎస్ కార్పొరేటర్లు సమావేశానికి వచ్చారని అధికారపక్షం విమర్శిస్తోంది. సభలో అలా వ్యవహరించడం సరికాదని మండిపడుతున్నా కాంగ్రెస్ కార్పొరేటర్లు. బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యులు కావాలనే సభలో గందరగోళం సృష్టించారని అంటున్నారు ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి. బడ్జెట్పై చర్చ జరగకుండా.. ఆ రెండు పార్టీలు కావాలనే గొడవ చేశాయని ఆయన అన్నారు.

## త్వరలో విద్యాలయాల ఆకస్మిక తనిఖీ: మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి 30 (అక్షరం న్యూస్)**
రానున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యాపకులు, ఉపాధ్యాయులకు సూచించారు. బంజారాహిల్స్ లోని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో బుధవారం పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలపై జిల్లాకు చెందిన అధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించాలని, కార్యాచరణ రూపొందించుకుని వందశాతం ఉత్తీర్ణతను నమోదు చేసేందుకు పాటుపడాలని ఆదేశించారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేసిన ఉపాధ్యాయులను ఆగస్టు 15న సన్మానిస్తామన్నారు. త్వరలో పాఠశాలలు, కళాశాలల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తానని చెప్పారు. వచ్చే జూన్‌లో విద్యాపరమైన అంశాలపై సమావేశం ఏర్పాటు చేయాలని డీఈఓను మంత్రి ఆదేశించారు. అనంతరం గతేడాది పదోతరగతి, ఇంటర్ ఫలితాలపై మంత్రి సమీక్షించారు. సమావేశంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట , డీఆర్ఓ వెంకటాచారి, డీఈఓ రోహిణి, డీఐఈఓ వడ్డెన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ అధికారులు కోటాజీ, ఆశన్న, ఇలియాస్ అహ్మద్, కాలేజీ ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లు, హెచ్ఎంలు పాల్గొన్నారు

# ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచిన బీజేపీ

**న్యూఢిల్లీ, జనవరి 30 (అక్షరం న్యూస్)**
మరికొద్ది రోజుల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో బీజేపీ.. తన దూకుడును పెంచింది. బుధవారం షాలిమార్ బాగ్ అసెంబ్లీ నియోజకవర్గంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై నిప్పులు చెరిగారు.
అవినీతిని తొలగిస్తామంటూ అధికారంలోకి వచ్చి.. వేలాది కోట్ల రూపాయిల కుంభకోణాలకు పాల్పడ్డారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఉల్లంఘించే పార్టీ ఆప్ అని ఆయన అభివర్ణించారు. హర్యానాలోని బీజేపీ ప్రభుత్వం యమునా నదిలో విషం కలిపిందంటూ కేజ్రీవాల్ విష ప్రచారం చేశారని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఢిల్లీ సీఎం షీలా దీక్షిత్‌ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారని గుర్తు చేశారు. అయితే ఆ తర్వాత అదే కాంగ్రెస్ పార్టీతో కేజ్రీవాల్ పొత్తు పెట్టుకున్నారని చెప్పారు.
ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఓటమి పాలవుతోందని కేజ్రీవాల్ ముందే గ్రహించారన్నారు. అందుకే యమునా నదిని విషపూరితం చేసిందంటూ ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఈ ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో యమునా నదిని శుద్ధి చేయడానికి వినియోగించాల్సిన నగదును అవినీతికి ఉపయోగించారన్నారు. కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆ పార్టీని అధికారంలో నుంచి దించాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఉద్బోధించారు. ఎన్నికల్లో తన పార్టీకి ఓటమి తప్పదని గ్రహించే.. కేజ్రీవాల్ ఈ తరహా రాజకీయాలకు పాల్పడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆప్ ప్రభుత్వం.. యుమునా నది నీటిని కలుషితం చేసి.. వాటిని ప్రజల చేత బలవంతంగా తాగించిందన్నారు.

ఫిబ్రవరి 5వ తేదీన జరగనున్న ఎన్నికల పోలింగ్‌లో బీజేపీకి ఓటు వేయడం ద్వారా ఆప్‌ను అధికారం నుంచి దింపాలంటూ ప్రజలకు ఆయన సూచించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే.. ఢిల్లీని దేశంలో నెంబర్ వన్ రాజధానిగా చేస్తామని దేశ రాజధాని ప్రజలకు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు.



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 5వ తేదీన జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 8వ తేదీన వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లలో బీజేపీ, ఆప్, కాంగ్రెస్ పార్టీల మధ్యే ప్రధాన పోటీ ఉంటుంది. 2013 నుంచి ఆప్ వరుసగా విజయం సాధిస్తు వస్తుంది. కానీ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పాలనకు చరమ గీతం పాడేందుకు బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. మరి ఢిల్లీ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది తెలియాలంటే మాత్రం ఫిబ్రవరి 8వ తేదీ వరకు వేచి చూడాలన్నది సుస్పష్టం.

## గాంధీ అందరికీ ఆదర్శప్రాయుడు
### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**చిట్యాల, జనవరి 30 (అక్షరం న్యూస్)**అహింసామార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గాంధీజీ అందరికీ ఆదర్శప్రాయుడని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దకాపర్తి శివారులోని గాంధీ గుడిలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అహింసామార్గం భవిష్యత్ తరాలకు అందించాలంటే మళ్లీ గాంధీ పుట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం స్వార్థం కారణంగా వ్యవస్థలు, రాజకీయాలు భ్రష్టుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్‌గా పోటీ చేయాలన్నా లక్షలు వెచ్చించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే వారికే పార్టీలు టికెట్లు ఇస్తే రాజకీయాలు కాస్తయినా మారుతాయన్నారు. జాతీయరహదారి వెంట గాంధీ గుడిని నిర్మించి భక్తులు దర్శించుకునే అవకాశాన్ని కల్పించిన ఆలయ ట్రస్టీ మోర శ్రీపాల్‌రెడ్డి, మోర భూపాల్‌రెడ్డి, పారుపల్లి వెంకటకృష్ణారావు, డాక్టర్ సీత అభినందనీయులన్నారు.



కార్యక్రమంలో రిటైర్డ్ చీఫ్ ఇన్‌కంటాక్స్ అధికారులు పీవీ.రావు, వెంకటేశ్వర్లు, జగదీషబాబు, శివార్చక విజయ్‌కుమార్, నాగసూరి వేణుగోపాల్, ఎస్‌కె.బాబూజీ, గోపాలగాంధీ, తదితరులు పాల్గొన్నారు.

# నింగిలో విమానం, హెలికాప్టర్ ఢీ

నలుగురు సిబ్బందితో కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరింది. రోనాల్డ్ రీగన్ ఎయిర్‌పోర్టులో దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్–60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. దీంతో భారీ శబ్ధంతో అవి రెండూ నదిలో కుప్పకూలాయి.
అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఆ విమానాన్ని పీఎస్‌ఏ నిర్వహిస్తున్నది. సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ప్రయాణికుల కోసం నదిలో గాలిస్తున్నారు. కాగా, ఈ ప్రమాదం కారణంగా రోనాల్డ్ రీగన్ విమానాశ్రయాన్ని అధికారులు మూసివేశారు. విమానాల రాకపోకలు నిలిపివేశారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆ ఇద్దరికి
# బెయిల్ మంజూరు

ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని భుజంగరావు, రాధాకిషన్ రావుకు తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని చాలా కీలకమైన అంశాలు బయటపడ్డ విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడంలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు పాత్ర ఉందని దర్యాప్తు అధికారులు నిర్ధారించారు. నాంపల్లి కోర్టు వీరి బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు ఇద్దరు. ఈ కేసులో పదినెలలకు పైగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని ఇరువురు హైకోర్టును కోరారు. వారి ఆరోగ్య పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం ఇద్దరికీ బెయిల్ మంజూరు చేసింది. అలాగే ఈకేసులో ఇంకా విచారణ సాగుతోందని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని, దర్యాప్తు అధికారులను కూడా ప్రభావితం చేసేలా ప్రయత్నిస్తే చర్యలు తప్పవని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది.

విదేశాలకు పారిపోయేందుకు అవకాశం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించడంతో వారి వ్యక్తిగతమైన పాస్ట్‌పోర్టులను సమర్పించాలని ఆదేశించింది. పోలీసులు ఎప్పుడు పిలిచినా వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని భుజంగరావు, రాధాకిషన్‌రావుకు ఆదేశాలు జారీచేసింది. ఇప్పటికే అనారోగ్య కారణాలతో రాధాకిషన్‌రావు ముందస్తు బెయిల్‌పై ఉన్నారు. ప్రస్తుతం హైకోర్ట్ బెయిల్ మంజూరు చేయడంతో భుజంగరావు రేపు (శనివారం) ఉదయం బెయిల్‌పై విడుదలయ్యే అవకాశం ఉంది.

### ఎస్సీ వర్గీకరణ ఆలస్యానికి
# కారణమిదే

మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కోరుకునే 58 కులాలది ధర్మపోరాటమని.. మాలలది స్వార్థం స్వలాభమని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువడగానే.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ అమలు చేస్తామని తీర్మానం చేశారని గుర్తుచేశారు. మాలల ఒత్తిడి వల్ల వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి జాప్యం చేస్తున్నారని మందకృష్ణ మాదిగ ఆరోపించారు.

ఏబీసీడీ ఎస్సీ వర్గీకరణ అమలు కోసమే "లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకలు" కార్యక్రమం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామని అన్నారు. ఉద్యోగాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయకుండా ఎందుకు ఉద్యోగాల భర్తీ చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో శాసించే స్థాయిలో మాలలు ఉండబట్టే సుప్రీంకోర్టు తీర్పు అమలు కావడం లేదని విమర్శించారు. మాజీ రాష్ట్రపతి కేఆర్ నారాయణ, ప్రధాన మంత్రులు వర్గీకరణకు అనుకూలమేనని గతంలో చెప్పిన ఎందుకు అమలు కావట్లేదని నిలదీశారు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మన్మోహన్ సింగ్‌లకు సలహాదారులు మాల ఐఏఎస్ అధికారులు కాబట్టే వర్గీకరణ జరగలేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో ఒకరికి పదవి అంటారు కానీ అమల్లోకి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఓ రెండు కుటుంబాలకే సకల సౌకర్యాలు కాంగ్రెస్ పార్టీ కల్పించిందని మందకృష్ణ మాదిగ విమర్శించారు.

## బీజేపీ అభ్యర్థికి పాదాభివందనం చేసిన మోడీ

**హైదరాబాద్, జనవరి 30 (అక్షరం న్యూస్)**
ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థికి పాదాభివందనం చేయడం ఆకట్టుకొంది. గురువారం ఘోండాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఈ సన్నివేశం చోటుచేసుకుంది. సభలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రధానికి పరిచయం చేశారు. వారంతా ఆయనకు పాదాభివందనం చేశారు. ప్రతాపగంజ్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న రవీందర్ సింగ్ నేగి (45)ని పరిచయం చేయబోగా ఆయన కూడా పాదాభివందనం చేశారు. కానీ మోదీ తిరిగి మూడుసార్లు ఆయనకు పాదాభివందనం చేశారు. నేగి ప్రస్తుతం బీజేపీ కౌన్సిలర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు వివాదాస్పదుడన్న పేరుంది.

## టెన్త్ విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం

**ఫిబ్రవరి 1 నుంచి మార్చి 20 వరకు అందజేత**
**ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.15 కేటాయింపు**

**మధ్యాహ్న భోజన ఏజెన్సీల ద్వారా పంపిణీ**

హైదరాబాద్, జనవరి30: ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం వేళల్లో అల్పాహారం అందజేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. మార్చి 21 నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించనుండటంతో ఫిబ్రవరి 1 నుంచి మార్చి 20 వరకు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు స్నాక్స్ అందిస్తారు. పాఠశాలల్లో వందశాతం ఫలితాలు సాధించేందుకు 3 వారాలుగా సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక తరగతులు చేపడుతున్నారు. విద్యార్థుల ఆకలి బాధలను దృష్టిలో ఉంచుకుని సాయంత్రం వేళల్లో అల్పాహారం అందించాలని నిర్ణయించారు.

11 కోట్ల రూపాయలు కేటాయింపు
ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.15 చొప్పున మంజూరు చేయబోతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో దాదాపు 2 లక్షల మంది పదో తరగతి విద్యార్థులు చదువుకుంటున్నారు. 38 రోజులకు సంబంధించి ప్రతి విద్యార్థిపై రూ. 570 చొప్పున దాదాపు 11 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేయనుంది.
రోజుకో రకం స్నాక్స్
స్పెషల్ క్లాసులు జరిగే 38 రోజుల్లో ఉడకబెట్టిన శనగలు, పెసర్లు, పల్లీలు–బెల్లం, మిల్లెట్ బిస్కెట్లు, ఉల్లిపాయ పకోడిలో రోజుకో రకాన్ని అందించనున్నారు. హైదరాబాద్ జిల్లాలో మన్నన్ ట్రస్టు ద్వారా, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీల ద్వారా అల్పాహారం పంపిణీ చేయనున్నారు.

# అక్షరం దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పోలీసులు







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా/ 30 (అక్షరంన్యూస్)**

సమాజహితం పనిచేస్తూ పత్రికా రంగంలో దినదిన అభివృద్ధి చెందుతున్న అక్షరం దినపత్రి నూతన సంవత్సర క్యాలెండర్ ను వైరా ఏసిపి యం. ఏ రెహమాన్, సీఐ సాగర్, ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ గురువారం వైరా లో ప్రారంభించారు. అక్షరం దినపత్రిక ను జిల్లా స్టాపర్ దేవబత్తిని సీతారాములు ఆధ్వర్యంలో రూపొందించినఈ క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి నాలుగో స్తంభంగా ఉన్న మీడియా అన్ని రంగాల్లో రాణించడం అభినందనీయం అన్నారు. సుదీర్ఘ కాలం పాటు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తున్న అక్షరం న్యూస్ దినపత్రిక భవిష్యత్తులో అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ్ సంఘం నాయకులు గోపి గౌడ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుండాల ప్రాజెక్టు ఏకో టూరిజం ప్రారంభం

## ఫిబ్రవరి నుండి ప్రత్యేక కార్యక్రమాలు..







**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ జనవరి 30 (అక్షరంన్యూస్)**

గుండాల ప్రాజెక్టు పరిసరాలు, పచ్చని అడవులు, ప్రకృతితో శుభ్రంగా నిండిన ఆహ్లాదకరమైన వాతావరణం, పర్యాటకులకు మరింత ఆకర్షణగా మారటానికి కసరత్తులు జరుగుతున్నాయి. ఫిబ్రవరి నెల నుండి, గుండాల ప్రాజెక్టు ఏకో టూరిజం ప్రాజెక్టుగా పరిణామం చెందేందుకు సమగ్ర ఏర్పాట్లు చేపడుతున్నట్లు తల్లాడ ఎఫ్ఆర్ఓ జీ. ఉమా తెలిపారు.గుండాల ప్రాజెక్టు, పులిగుండాల ప్రాంతం లోని ఒక ప్రత్యేకమైన ప్రదేశం, ప్రకృతిని, పర్యాటక అనుభూతిని కలిపి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుంది. ప్రాజెక్టులో ఆహ్లాదకరమైన అనుభవాలను కల్పించేందుకు పర్యాటకులకు ప్రకృతి మార్గదర్శకత్వం అందించడంతో పాటు, సౌకర్యాల కోసం అనేక చర్యలు చేపట్టారు.జిల్లా కలెక్టర్ ముజంమిల్ ఖాన్ గుండాల ప్రాజెక్టును సందర్శించి, వృద్ధిపోతున్న పర్యాటక రంగాన్ని పరిశీలించారు. ఈ సందర్శనలో, ఎఫ్ఆర్ఓ జీ. ఉమా మాట్లాడుతూ, పర్యాటకుల ఆకర్షణకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ప్రాజెక్టు ద్వారా పర్యాటకులకి సహజమైన ప్రకృతి అందాలను, అడవి జంతువులను, పక్షులను సమీపించి చూడగలిగే అవకాశం కల్పించబడుతుంది.పర్యాటకుల రంజింపును ముందుకు తీసుకెళ్లడానికి, పాలపిట్ట ఓరల్ టవర్ ను ఏర్పాటు చేశారు. ఇందులో, పర్యాటకులు పచ్చని అడవులు, పల్లెల పరిసరాలనుండి ప్రకృతి ధ్వనులను వినగలుగుతారు. ఈ టవర్ ద్వారా పర్యాటకులు ప్రకృతి పరిసరాలను ఆస్వాదించడంతో పాటు, ప్రకృతిలో ఉన్న ప్రతి జీవి జీవిత పద్ధతిని కూడా తెలుసుకోగలుగుతారు.బోటింగ్ సౌకర్యం కూడా ప్రవేశపెట్టబడింది. పర్యాటకులు చెరువులో గడిపే సమయం నుండి సరికొత్త అనుభవాలను పొందగలుగుతారు. బోటింగ్ ద్వారా చెరువులో తేలే పక్షుల పాటలు, అడవి జీవుల శబ్దాలు మరింత ఆనందంగా మారుతాయి. ఈ కార్యక్రమం సందర్శకులకు, ప్రకృతి స్నేహితులకు మరింత ఆకర్షణీయంగా ఉంటుంది.వసతి కాటేజీల ఏర్పాటు కూడా చేస్తారు, ఈ కాటేజీలు ప్రకృతితో సమన్వయం చేసేందుకు, పర్యాటకులకు మరింత సౌకర్యాన్ని అందించేందుకు రూపొందించబడ్డాయి. స్వచ్ఛత, స్వాగతం, మరియు మన్నికైన బేసిక్ ఫాసిలిటీలతో ఈ వసతి ప్రాంతాలు పర్యాటకులకు ఎంతో విశ్రాంతిని అందిస్తాయి.పర్యాటకులను ఆకట్టుకునేందుకు తీసుకుంటున్న మరొక ప్రత్యేక చర్య, గైడ్ టూర్లు. పులిగుండాల చరిత్ర, చెరువులో సంచరించే పక్షులు, జంతువులు మరియు ప్రకృతిని మరింత సుదీర్ఘంగా వివరించే గైడ్‌లను అందుబాటులో ఉంచబడతాయి. ఈ గైడ్‌లు పర్యాటకులకు ప్రకృతిని, పశువుల జీవన శైలి, వాటి గుణములు, వివిధ ప్రాజెక్టు ప్రాంతాల గురించి సమగ్రంగా వివరించే విధంగా రూపొందించబడ్డాయి.పిల్లల కోసం సైక్లింగ్ సౌకర్యం కూడా అందించబడుతుంది. సైక్లింగ్ ట్రాక్‌లు, అడవి మార్గాలు, సరళమైన ప్రయాణాలు, ప్రకృతిని ఆస్వాదిస్తూ సందర్శకులు సైక్లింగ్ చేయగలుగుతారు. ఇది పిల్లలలో ఆలోచనాత్మకతను పెంచి, ప్రకృతిపై మరింత ప్రేమ కలిగిస్తుంది.ప్రకృతి పరిరక్షణ విషయంలో ఎఫ్ఆర్ఓ జీ. ఉమా అభిప్రాయంగా, "ప్రకృతిని కాపాడుకోవడం మన బాధ్యత. పర్యాటకుల కోసం ఈ ప్రాజెక్టును ప్రారంభించేప్పుడు, ప్రకృతిని రక్షించుకోవడం, ప్రకృతి ప్రియమైన వ్యక్తులకు అనుభవాలను అందించడం దృష్టిలో ఉంచుకొని ఈ కార్యాచరణను రూపొందించాము." అని పేర్కొన్నారు.సందర్శకులు, ఈ ప్రాజెక్టును సందర్శించి తమ కుటుంబంతో, పిల్లలతో ఆనందంగా గడిపే అవకాశం కలుగుతుంది. ప్రతి కార్యకలాపం, ఆకర్షణ, ప్రత్యేకమైన కార్యక్రమాలు పర్యాటకులను కసరత్తు చేసే విధంగా ఉంటాయి.సారాంశంగా, గుండాల ప్రాజెక్టు ఏకో టూరిజం, ప్రకృతి ప్రక్రియలను పరిరక్షిస్తూ, పర్యాటకులకు కొత్త అనుభవాలను అందించడమే కాకుండా, రీజనల్ టూరిజం రంగాన్ని దృఢీకరించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రాజెక్టులో ఏకో ఫ్రెండ్‌లీ చర్యలు, కొత్త సౌకర్యాలు, ఈ ప్రాంతంలో ప్రకృతిని పరిరక్షించే విధానాలు ఆచరణలోకి తెస్తున్నాయి.పర్యాటకుల ముందున్న అనుభవం మరింత రంజింపగా మారుతుంది, ఒకే సమయంలో ప్రకృతి పరిరక్షణ, పర్యాటక అనుభవం కూడా పెరుగుతుందని, ఈ ప్రాజెక్టు రాబోయే కాలంలో గ్రామీణ ప్రాంతానికి గొప్ప లాభాలను తీసుకొస్తుందని స్థానికుల అభిప్రాయం.




# ఢిల్లీ సార్వత్రిక ఎన్నికల్లో బీపీ నాయక్ ప్రచారం..

**రోహిత్ చౌదరి నిబద్ధతగల నేత..**
**దేశ రాజధాని అయిన ఢిల్లీ ఈరోజు యాచించే స్థితిలో ఉంది...**
**ఢిల్లీకి పూర్వ వైభవం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాలి...**
**నరేంద్ర మోడీ, కేజ్రీవాల్ అబద్దాలు అందంగా చెప్పడంలో దిట్ట...**
**ఢిల్లీని గాడిలో పెట్టడం, అభివృద్ధి చేయడమే లక్ష్యం, ఇది రాహుల్ గాంధీ గ్యారెంటీ..**
**ఢిల్లీ ప్రజల ఆయుషు సగటున 12 సంవత్సరాల తగ్గుతుంది...**
**ఢిల్లీ ప్రజలు ఆలోచించి ఓటు వేయండి..బీపీ నాయక్**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా/30 (అక్షరంన్యూస్)**

న్యూఢిల్లీ/బోనకల్: కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి శ్రీ రోహిత్ చౌదరి నాంగులోయి నియోజకవర్గము నుండి పోటీ చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. శ్రీ రోహిత్ చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ మద్దతుగా లికాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీపీ నాయక్‌లి గురువారం నిహాల్ విహార్ ప్రాంతంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఢిల్లీ నేడు యాచించే స్థాయికి దిగజారి పోవడం నిజంగా బాధాకరమని వ్యక్తపరిచారు. త్రాగడానికి స్వచ్ఛమైన నీరు లేక పొరుగు రాష్ట్రాల నుండి యాచిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతుందని ఆయన అన్నారు. ఢిల్లీ పట్టణానికి షీలా దీక్షిత్ సమయంలో అత్యంత ఆదరణ పేరు ప్రఖ్యాతలు వచ్చాయని తిరిగి ఢిల్లీ పునర్ వైభవాన్ని తీసుకురావడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఇది సరైన సమయమని కార్యకర్తలందరూ నిబద్ధతతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావాలని పిలుపునిచ్చారు. మోసపూరిత వాగ్దానాలు చేయడంలో నరేంద్ర మోడీ, కేజ్రీవాలు కవల పిల్లల వలే పోటీ పడుతున్నారని, ప్రజా అవసరాలు, అభివృద్ధిని మరిచి బూటకపు వాగ్దానాలు ఇవ్వడంలో ముందున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీ దేశానికి రాజధాని కాక ఒక ప్రత్యేకమైన రాష్ట్రంగా సరైన గుర్తింపు లేదని ఆయన ఆవేదనకు వెల్లడించారు. ఢిల్లీ ప్రజలు పెరిగిన కాలుష్యం కారణంగా సగటున 10 నుండి 12 సంవత్సరాల ఆయుష్ ను కోల్పోతున్నారని. కాలుష్యాన్ని నివారించడంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రెండు విఫలమయ్యాయని. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని ఇవ్వడానికి దీర్ఘకాలిక ప్రణాళికలు గత దశాబ్ద కాలంగా ఏమీ జరగలేదని, కోటి ఉద్యోగాలు ఇస్తామన్న నరేంద్ర మోడీ, నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు అని కేజ్రీవాల్ తప్పుడు వాగ్దానాలతో నిరుద్యోగుల మనోభావాలతో ఆటలాడుతున్నారని, ఇలాంటివారిని తప్పకుండా ఓడించాలని పిలుపునిచ్చారు.

నరేంద్ర మోడీ, కేజ్రీవాల్ ఇద్దరూ రిజర్వేషన్లకు వ్యతిరేకమని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని నినాదానికి వ్యతిరేకమని, అట్టడుగున జీవిస్తున్న పేదలకు, మైనార్టీలకు, పీడిత వర్గాల ప్రజలకు వ్యతిరేకమని. నరేంద్ర మోడీ, కేజ్రీవాల్ నిర్ణయాలు అంబానీ ఆదానీలు లాంటి ధనవంతులను ధనవంతులుగా చేయడమే, పేదలను అత్యంత పేదలుగా మార్చడమే వాళ్ళ ధ్యేయమని అన్నారు. శ్రీ రాహుల్ గాంధీ నిబద్ధతగల నాయకుడని చెప్పిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే, కులగణన చేసి ప్రజల పట్ల అంకితభావాన్ని నిరూపించారని అన్నారు.

నరేంద్ర మోడీ, కేజ్రీవాల్ వారి కుర్చీలను కాపాడుకోవడం కోసమే రాజకీయాలు చేస్తున్నారని దుయపడ్డారు. ఢిల్లీ ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని, కాంగ్రెస్ పార్టీకి మరల అవకాశాన్ని ఇవ్వాలని అభ్యర్థించారు. శ్రీ రోహిత్ చౌదరి ఒక నిబద్ధత గల నాయకుడని, నాంగులోయి ప్రజల బాధలు తెలిసిన వ్యక్తిగా, అనేక సమస్యలకు ఒకే ఒక్క జవాబుగా రోహిత్ చౌదరి ఉన్నారని. నాంగ్లోయి ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే, ప్రజలందరికీ స్వచ్ఛమైన నీరు అందాలంటే, మౌలిక సదుపాయాలు సక్రమంగా జరగాలంటే, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలంటే, పట్టణం అభివృద్ధి చెందాలంటే, మహిళలకు మేలు జరగాలంటే, ఉద్యోగాలు రావాలంటే రోహిత్ చౌదరి లాంటి వారు కచ్చితంగా గెలవాలి వారిని గెలిపించాలని రెండు చేతులు జోడించి అభ్యర్థించారు. రాష్ట్రాన్ని ద్వేషం పేరుతో, నాటకాల పేరుతో ధ్వంసం చేసేవారు ఒకవైపు అని, రాష్ట్రాన్ని పూర్వ వైభవం తీసుకురావాలని అభివృద్ధి చేయాలన్న కాంగ్రెస్ మరోవైపు అని.
ప్రజలు ఆలోచన చేసి కాంగ్రెస్ వైపే నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోఘనంగా గాంధీ వర్ధంతి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 30:**
జాతిపిత మహాత్మ గాంధీ సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి గురువారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, ఎండి. బాషుమియా. గాదె మహేందర్ రెడ్డి, కడారి రవి, లోనే శ్రావణ్ కుమార్. ఇబ్రహీం పాష, బిర్రు మదు, మినుముల వెంకట రెడ్డి, రంగు రాజు. తోటకూరి రమేష్, కొలిపాక మల్లేష్, మడికంటి మధు, వడ్లకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టి న్యూస్ విలేకరి తోట రామకృష్ణ మాతృమూర్తి మృతి పట్ల సంతాపం తెలిపిన.రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల





**భద్రాద్రి కొత్తగూడెం/ పాల్వంచ/ జనవరి 30 (అక్షరంన్యూస్)**
పాల్వంచ శ్రీనివాస కాలనీ కి చెందిన టి న్యూస్ విలేకరి తోట రామకృష్ణ మాతృమూర్తి రఘునందమ్మ మరణించగా గురువారం రామకృష్ణ నివాసంలో ఆమె భౌతికకాయానికి రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుకూరి రాము, దారా చిరంజీవి, చల్లగుండ్ల వీరభద్రం, విలేకరి కొప్పుల రవీందర్, చావా రవి,తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ అహింసా సిద్ధాంతమే దేశప్రజల కు శ్రీరామ రక్ష

### రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల





**భద్రాద్రి కొత్తగూడెం/ పాల్వంచ/ జనవరి 30 (అక్షరంన్యూస్)**
గాంధీజీ అహింస సిద్ధాంతం ద్వారానే భారతదేశానికి స్వతంత్రం తీసుకొచ్చారని, ఆయన సిద్ధాంతాలే దేశ ప్రజలకు శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.మహాత్మ, జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం పాల్వంచ మార్కెట్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి సకలజనుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణానికి చెందిన వర్తక సంఘం, వ్యాపారస్తులు, వివిధ రాజకీయ పక్షాలు, హమాలీలు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల ముఖ్యఅతిథిగాలి పాల్గొని ప్రసంగిస్తూ అహింస వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాలనైనా సాధించవచ్చని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి భారతీయుడు ఆయన అడుగుజాడల్లో నడవాలని లికొత్వాలలి కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ విఆర్ కె ఆచార్యులు, బ్యాంకు చారి, కొప్పరపు రాము, పసుమర్తి నాగేశ్వరరావు, కుమార్ సార్, మీసా లింగయ్య, సందు ప్రభాకర్, బెల్లంకొండ వాసుదేవరావు, దోర్నాల సతీష్, సునీల్,పెండ్యాల రాము, ఎస్ వి శేషాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మాస్టి రాష్ట్ర అధ్యక్షునిగాదంతనపల్లి చిన్న స్వామి

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 30 అక్షరం న్యూస్:**
మండల కేంద్రానికి చెందిన దంతనపల్లి చిన్నస్వామి రాష్ట్ర అధ్యక్షుడు కావడం నిజంగా గర్వించదగ్గ విషయమని వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్ కుమార్ కొనియాడారు గురువారం శాల్వాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు మంచి వాక్చాతుర్యమున్న సబ్జెక్టు ఉన్న చిన్నస్వామిని రాష్ట్ర అధ్యక్షుడు చేయడం మన గ్రామానికి దక్కిన అరుదైన గౌరవం అని వైస్ ఎంపీపీ అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ధర్మయ్య, అధ్యక్షులు రాజు, మాజీ వార్డు సభ్యులు దంతనపల్లి రాజేందర్,సంతోష్,అజయ్, లక్ష్మీ నరసింహ ఆ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పర్యావరణ విద్య పరీక్ష...

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ వైరా జనవరి/30 (అక్షరంన్యూస్)**

వైరా పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెంటర్ నెంబర్ (43008) లో గురువారం తెలంగాణ ఇంటర్ బోర్డు వారి ఆదేశానుసారం మొదటి సంవత్సర విద్యార్థులకు పర్యావరణం విద్య పరీక్షను నిర్వహించినట్లు, స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్. నవీన జ్యోతి తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల పాసు కావటానికి జనరల్ మరియు ఒకేషనల్ విద్యార్థులు కు తప్పనిసరిగా పర్యావరణ విద్యలో ప్రాక్టికల్ మరియు ఎగ్జామ్ తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు నిబంధన ప్రకారం పాస్ కావాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఇంటర్ బోర్డు వారి నిబంధన ప్రకారం అన్ని కళాశాలలో కూడా పర్యావరణ విద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 81 మంది విద్యార్థులు గాను 76 మంది పరీక్షకు హాజరు కావడం జరిగింది అని తెలిపారు. 31/1/2025 తేదీన మొదటి సంవత్సరం జనరల్ మరియు ఒకేషనల్ విద్యార్థులకు, ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ పరీక్ష ను తెలంగాణ ఇంటర్ బోర్డు ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్నామని విద్యార్థులు తప్పనిసరిగా ఈ పరీక్షకి హాజరు కావాలని, ఈ పరీక్ష హాజరు కాకపోతే మొదటి సంవత్సరం ఉత్తీర్ణత కారని కాబట్టి తప్పనిసరిగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకావాలని తెలుపుతూ ,అదే విధంగా 01/02/2025 (ఫిబ్రవరి మొదటి తేదీన) ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ పరీక్ష తెలంగాణ బోర్డ్ ఆదేశాల ప్రకారం స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నామని, ఈ పరీక్ష కు కూడా విద్యార్థులు తప్పనిసరిగా హాజర అవ్వాలని, హాజరుకాని విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో పాసు కారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్. నవీన్ జ్యోతి తెలిపారు.

**విద్యార్థుల క్రమశిక్షణతో పరీక్షలకు సిద్ధమై ,ఉత్తీర్ణత సాధించాలి..**
**ఖమ్మం జిల్లా( ఎన్ఎస్.ఎస్) ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస రావు**

ప్రభుత్వ జూనియర్ కళాశాల చదివే విద్యార్థులు క్రమశిక్షణతో మంచి నడవడికతో, పట్టుదలతో చదివి జీవితంలో మంచి శిఖరాలకు చేరాలని ఖమ్మం జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ శ్రీనివాస రావు తెలిపారు. ఈరోజు వైరా పట్టణంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్ నవీన్ జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ ,ప్రభుత్వ జూనియర్ కళాశాల చదివే విద్యార్థులు తల్లిదండ్రులు చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతూ తమ పిల్లల చదివిస్తున్నారని తెలుపుతూ,ఈ విషయాన్ని గమనించి విద్యార్థులు




చెడు స్నేహాలు మరియు సెల్ఫోన్ వంటి వాటికి దూరంగా ఉంటూ చెడు అలవాట్లు చెడు స్నేహాలు పట్టకుండా చాలా క్రమశిక్షణతో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు హితబోధ చేశారు.

ఈ సందర్భంగా స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025 వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ మార్కుల సాధించిన వారికి తన వంతు కర్తవంగా ప్రైజ్ మనీ ప్రకటించడం జరిగింది. విద్యార్థులందరూ ఆదర్శ వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని వైరా కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్ నవీన్ జ్యోతి ,ఖమ్మం జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ శ్రీనివాసరావ్ కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

స్థానిక ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ బండి ఈశ్వర్ %ఎశీవ శీట్ ష్ఠుఅనిం% తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని ,విద్యార్థులు టీచింగ్, నాన్- టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి దయాకర్ రెడ్డి సత్కారం...



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి/ 30 (అక్షరంన్యూస్)**

కేన్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ గా నియమితులైన యరబోలు సూర్యనారాయణ రెడ్డిని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కారించారు. నూతన కౌన్సిల్ బాధ్యులు దయాకర్ రెడ్డిని ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణతో పాటు కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సూచనల మేరకు చక్కెర కార్మాగార అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# లాలాపురం తుమ్మలచెరువు లో నిర్మించిన చేపల చెరువు తొలిగింపు ..

**అధికారులకు, రైతు సంఘం నుంచి అభినందనలు..**
**నాటి బీఆర్ఎస్ పాలన లో చెపల చెరువు నిర్మాణం..**
**సాగు నీటి ప్రాజెక్టులు పరిధిలో ఇచ్చిన**
**ధరణి పాస్ పుస్తకాలు రద్దు చేయాలి ..**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా/ 30 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలో లాలా పురం లో తుమ్మల చెరువు నైజాం ప్రభుత్వ కాలం లో వంద సంవత్సరాల క్రితమే నిర్మాణం జరిగింది. తుమ్మల చెరువు తోపాటు ఈదుల చెరువు గోలుసు కట్టుగా నిర్మాణం చేసి ఆ చెరువు ల క్రింద వందలాది ఎకరాల్లో సాగు చేయడం జరిగింది. 1950 కి ముందు నుంచి రెండు చెరువులు ప్రభుత్వ రికార్డుల్లో చెరువులు నమోదు అయ్యాయి, కాలక్రమంలో ధరణి పోర్టల్ ఆధారంగా కొందరు రైతులు చెరువులు తమ భూములు గా చిత్రీకరించి పట్టాదారు పాస్ పుస్తకాలు పొందటం జరిగింది,2020 తర్వాత రెవెన్యూ, వ్యవసాయ, నీటి పారుదల, మున్సిపాలిటీ అనుమతి లేకుండా, తమ పొరుగు రైతులు ఏలాంటి అభ్యంతరం లేదని ధృవీకరణ పత్రం సమర్పించకుండనే ఏకంగా తుమ్మల చెరువు కట్టకు వంద అడుగుల దూరంలో మరోకట్ట నిర్మాణం చేసి ఐదు ఎకరాల విస్తీర్ణంలో చెపల చెరువు నిర్మాణం చేయటం జరిగింది.

తుమ్మల చెరువు లో చెపల చెరువు నిర్మాణం తొలింగించాలని 2022 నుంచి ఆయకట్టు రైతులు, గ్రామ ప్రజలు సమిష్టి గా అధికారులు కు పిర్యాదు చేశారు, అధికారులు పట్టించుకోకపోవడం తో చెరువు దగ్గర ఆందోళన వ్యక్తం చేశారు, రాస్తారోకోలు నిర్వహించారు, జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా, ఇరిగేషన్ సిఈ కార్యాలయం వద్ద రైతులు ఒకరోజు అంతా ధర్నా నిర్వహించారు, అప్పటి వైరా శానససభ్యుడు రాములు నాయక్, ఇరిగేషన్ అధికారులు తో కలిసి వైరా రిజర్వాయర్ ఆయకట్టు కు



నీటి విడుదల సందర్భంగా రైతులు నిరసన వ్యక్తం చేశారు, హైదరాబాద్ జలసౌధ వద్ద రైతులు ధర్నా నిర్వహించారు . మంత్రులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వడం జరిగింది, నాటి ప్రతిపక్ష పార్టీలు తుమ్మల చెరువు లో చెపల చెరువు పరిశీలించి నిర్మాణం తొలింగించాలని డిమాండ్ చేశారు . రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి హైదరాబాద్ మహా నగరంలో ప్రభుత్వ చెరువులు భూములు ఆక్రమణ దారులు నుంచి విడిపించేందుకు హైడ్రా ఏర్పాటు చేయడం తో రైతులు మరోసారి పోరాబాట నిర్వహించారు ప్రభుత్వ యంత్రాంగం తుమ్మల చెరువు లో తటు లో నిర్మాణం చేసిన చెపల చెరువు గత నాలుగు రోజుల క్రితం ఇరిగేషన్, ఫిషరీస్, రెవెన్యూ, పోలీసు అధికారులు తొలగించారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు గురువారం తొలిగించిన చెపల చెరువు కట్టలు పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ చెపల చెరువు నిర్మాణం ప్రారంభం లోనే రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు అని గుర్తు చేశారు. వైరా రిజర్వాయర్ ఆక్రమణ చేసి గతంలో రెడ్డి గూడెం రెవెన్యూ లో చెపల చెరువు నిర్మాణం చేయటం తో రైతు సంఘం ఉద్యమం తో రెండు సంవత్సరాల క్రితం అధికారులు తొలగించారు అని గుర్తు చేశారు.ప్రభుత్వ చెరువులు కుంటలు, బావులు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల అందరి పై ఉందని అన్నారు, వైరా రిజర్వాయర్ కూడా వందలాది ఎకరాలు ఆక్రమణలకు గురి అవుతుంది అని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు పరిధిలో ఇచ్చిన ధరణి పోర్టల్ పాస్ పుస్తకాలు రద్దు చేయాలని రాంబాబు డిమాండ్ చేశారు.మూడున్నర సంవత్సరాల నుంచి రైతులు పోరాటం చేయడం తో స్పందించి తుమ్మల చెరువు లో చెపల చెరువు నిర్మాణం తొలింగించటకు సహకారం అందించిన వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్ కి, పోలీసు అధికారులు, రెవెన్యూ, ఇరిగేషన్, ఫిషరీస్ అధికారులకు రైతులు అభినందనలు తెలిపారు

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, జిల్లా నాయకులు దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, గోపవరం సోసైటి డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య రైతు సంఘం నాయకులు సంక్రాంతి పురుషోత్తం, వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ,మండవ బ్రహ్మేశ్వరావు, రాందాసు, ఆయకట్టు రైతులు పాసంగులపాటి రవి,మెదుగు వెంకట్,
చింత నిప్పు ప్రసాద్, ఎస్ కె ఖాసిం, ప్రభాకర్, బాబు , సతీష్, సిద్దా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన హామీలను నేరవర్చడంలో కాంగ్రెస్ విఫలం

## మండల ఇంచార్జ్ వై,కుమార్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షర న్యూస్ )జనవరి 30:**

ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను నేరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూ గా విఫలమైందని బీఆర్ఎస్ మండల ఇన్చార్జ్ వై.కుమార్ గౌడ్ ఆరోపించారు. మండల కేంద్రంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి గురువారం బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు కార్యక్రమంలో బీఆర్ఎస్ నా కులు ముసిపట్ల విజయ్, నూనెముంతల యాకస్వామి, లోక్కుంట్ల సృజన్, దుబ్బాక హరీష్, ముక్క పరుశరాములు, బండి కుమార్, ద్యావర యాకయ్య, కడారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 30(అక్షరం న్యూస్)**

ఓదెల మండలం హరిపురం గ్రామంలో ఇటీవల మరణించిన. కాసారపు ఐలయ్య అట్టుపల్లి మల్లయ్య కుటుంబ సభ్యులను పరవశించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# వైరా నియోజకవర్గంలో వరి ధాన్యం పండించిన రైతులు అధైర్య పడొద్దు...

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా/ 30 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలోరైతాంగం ఆందోళన చెందకండి ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధర తో కొనుగోలు చేస్తుంది 500 రూపాయలు బోనస్ కూడా వేస్తుంది అని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు . ఏ ఒక్క రైతు కూడా ప్రవేట్ వ్యాపారులకు అమ్మకండి నేను కలెక్టర్ తో మాట్లాడిన ప్రతి గింజ కొనుగోలు చేస్తాము అని భరోసా ఇస్తున్న అని రైతాంగానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తెలియజేశారు.

# విషపురుగు కాటుతో వ్యక్తి మృతి

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 30 అక్షరం న్యూస్:**

విషపురుగు కాటుతో మృతి చెందిన సంఘటన మండలంలోని కిష్టంపేట గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే మండలంలోని కిష్టంపేట గ్రామానికి బండి మధునయ్య అదే గ్రామంలోని పాఠశాలలో పార్ట్ టైం స్వీపర్ గా పని చేస్తున్నాడు, జనవరి 26వ తేదీన సాయంత్రం సమయన జాతీయ జెండాను దింపి స్టోర్ రూమ్ లో భద్రపరిచే క్రమంలో, ఏదో విషపురుగు కుట్టింది, అది గమనించిన అతను ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు తెలుపగా, చికిత్స కొరకు మరుసటి రోజు కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స చేయించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ని ఎంజీఎం హాస్పిటల్ కి వెళ్లి చికిత్స కొనసాగిస్తుండగా, బుధవారం సాయంత్రం డాక్టర్ లు మధునయ్య చనిపోయినట్లు తెలిపారని, విషపురుకుట్టి ఇన్ఫెక్షన్ అయి చనిపోయినట్లు కొడుకు బండి సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు

# నేడు వైరాలో మంత్రి పొంగులేటి పర్యటన...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా/ 30 (అక్షరంన్యూస్)

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వైరా నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి పర్యటన కొనసాగుతుందని తెలిపారు.

వైరా పట్టణంలో ఇటీవల మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి రంగారావు కుటుంబాన్ని, వైరా మండలంలోని విప్పలమడకలో రిపోర్టర్ మేడా సంపత్ మాతృమూర్తి మేడా రాణి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా గరికపాడులో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు తేళ్లూరి విజయరావును పరామర్శిస్తారని తెలిపారు. కావున స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# హిమాచల్ ప్రదేశ్ సీఎంతో, తెలంగాణ ఉప సీఎం భట్టి విక్రమార్క భేటీ..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 (అక్షరంన్యూస్)**



హైదరాబాద్: హిమాచల్ ప్రదేశ్‌లో తెలంగాణ ప్రభుత్వం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు చేపట్టబోతుంది. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం బూట్ బిల్ట్ ఓన్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్, విధానంలో22 హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు చేపట్టబోతుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం
100 మెగావాట్లకు పైగా కెపాసిటీ గల ప్రాజెక్టులు చేపడుతుం దని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం ఢిల్లీలో హిమా చల్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖుతో భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. 400 మెగావాట్ల సెలి, 120 మెగావాట్ల మియర్ ప్రాజెక్టు లపై ఆసక్తి చూపుతోందని.. వీటిని చేపట్టేందుకు ఎంవో యూ సిద్ధం చేయాలని కోరారు. దానిని పరిశీలించి వీలైనంత త్వరగా ఒప్పం దం చేసుకునేలా తాను చర్యలు చేపడుతానని భట్టి హామీ ఇచ్చారు.

# మహాత్మ గాంధీకి ఘన నివాళులు

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 (అక్షరంన్యూస్)**

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీచౌక్ నందు నగర అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలకవర్గం మరియు కార్యవర్గం గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగినది . ఈ సందర్భంగా గుమ్మడవెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీ ఆశయాలను అందరం అనుసరించాలని చెబుతూ స్వతంత్రం కోసం పోరాడిన యోధుడు మన గాంధీ మహాత్ముడు అని వారి మార్గంలో అందరూ పయనించాలని కోరారు . ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మా శెట్టి వరప్రసాద్ , గౌరవ సలహాదారులు %d% వాసవి క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు , సెక్రటరీ రాయపూడి రవికుమార్ , కోశాధికారి రాయపూడి జయరామ్ , ప్రథమ ఉపాధ్యక్షులు ఊటూరి లక్ష్మీనరసింహారావు , అదనపు కార్యదర్శి యడమకంటి రామారావు , ప్రోగ్రాం చైర్మన్ బూర్లే పుల్లారావు , కందిబండ వేణుగోపాల్ , కురువెల్ల గోపాలకృష్ణమూర్తి ,బూర్లే లక్ష్మీనారాయణ , యాద్రం సుజాత ఆర్యవైశ్య మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీకి నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 30/ అక్షరం న్యూస్ :**

మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను చేస్తున్న మోసాలను ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి గాంధీ చిత్రపటానికి అందజేశారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాల మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు పూర్తి చేసుకున్నా 420 హామీలు మాత్రం అమలు చేయలేదని అన్నారు. ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. అనంతరం పుప్పాలగూడలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పుప్పాలగూడ బొడ్రాయి నుంచి ఊరగుట్ట నాగులమ్మ గుడి వరకు ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ కోసం తవ్వకాలు జరిపి రహదారి మరమ్మతులు చేయలేదని తెలిపారు. అక్కడి నుంచి నల్ల పోచమ్మ మందిరానికి వెళ్లే రహదారి గుంతల మయంగా మారిందని, మందిరం పక్కన చిన్నపాటి రహదారిలో ట్రాన్స్ఫార్మర్ కు సంబంధించిన కరెంటు స్తంభం వేయడంతో పిల్లలకు పెద్దలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఎల్ఐసి కాలనీ వద్ద ఇటీవల నామమాత్రంగా రోడ్డు మరమ్మతులు చేయించాలని అన్నారు. సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు తెలిపినట్లు వివరించారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సమస్య పరిష్కారానికి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధనరాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలు రూపా రెడ్డి, ఉపేంద్రనాథ్ రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, ఏర్పుల శ్రీకాంత్, గుట్టమీది రాఘవేందర్, సంగం శ్రీకాంత్, ధర్మపురి సుమనళిని, ప్రకాష్, బండమీది మల్లేష్, మల్యాద్రి నాయుడు, శ్రీబాబు, శ్రీశైలం, యాలాల కిరణ్, సుమన్, దిలీప్, ప్రవీణ్, ఆరిఫ్ మహమ్మద్, శ్రీధర్, కృష్ణ రాజీ, మధు చందన, తరుణ్, మహేష్, రవి సాగర్, మహేందర్, రాజు, రమేష్, షేక్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనుల్లో తీవ్ర విషాదం!

## – బండరాళ్లు మీద పడి ఇద్దరు మృతి. –శోకసముద్రంలో గోవర్ధనగిరి. –తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి.

**హుస్నాబాద్ /సిద్దిపేట జనవరి30(అక్షరం న్యూస్ )**
సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జరిగిన ప్రమాదంలో తల్లీ,కూతుళ్లు మృతిచెందారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని హుటాహుటిన దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. గ్రామస్తుల సమాచారం ప్రకారం, గ్రామంలోని ఉపాధి హామీ కూలీలు గత కొన్నిరోజులుగా ఊరిలో ఉన్నటువంటి గుట్ట వద్ద మట్టి తీసే పనులు చేస్తున్నారు. రోజు లాగానే ఈ రోజు కూడా కూలీలు పనికి వెళ్లారు. గుట్ట మీద బండ రాళ్లు ఉండటంతో కూలీలు చుట్టూ ఉన్న మట్టిని తొలగించడంతో ఒక్కసారిగా ఆ బండరాళ్లు కిందికి దొర్లుతూ పనిచేస్తున్న కూలీల పై పడ్డాయి. ప్రమాద స్థలంలో గ్రామానికి చెందిన మహిళా కందారపు సరోజన (51), అదే గ్రామంలో నివసిస్తున్న తన కూతురు అన్నారి మమతా (32) అక్కడికక్కడే మృతి చెందారు. మరొక ఇద్దరు కూలీలకు రెండు కాళ్లు విరిగిపోగా, వెంటనే స్పందించిన మిగతా కూలీలు గ్రామస్థులకు తెలపటంతో జేసీబీని తీసుకొచ్చి బండరాళ్లను, మట్టిని తొలగించి మృతదేహాలను బయటకు తీశారు. ప్రమాదం జరిగిన స్థలానికి గోవర్ధనగిరి ప్రజలు, బంధువులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. మృతి చెందిన ఇద్దరు మహిళలను పోస్టుమార్టం కొరకు హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. –ఉపాధి హామీ కూలీల పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి. ఉపాధి హామీ కూలీలు మరణించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనకు సంబంధించిన కారణాల





పై జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. ఉపాధి హామీలో ఇద్దరి మరణానికి కారణమైన ఘటన పై జిల్లా అధికారులతో విచారణకు ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మరణించిన ,గాయపడిన ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా కల్పించారు.

## ఎన్టిపిసి టౌన్షిప్ లో గ్రాస్ కటింగ్ సివిల్ విభాగాల్లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ వేతన జీవో అమలు చేయండి ... చిలుక శంకర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎన్టీపిసి ప్లాంట్ లో మరియు టౌన్షిప్ ఏరియాలలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రాస్ కటింగ్, సివిల్ విభాగాలలో వందలమంది కార్మికులు వివిధ కాంట్రాక్టర్ల వద్ద పనిచేస్తున్న కార్మికులకు పిఎఫ్ఎస్ఐ. వేతన జీవో అమలు కావడం లేదని పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మిక సంఘం ఐఎఫ్టియు ప్రధాన కార్యదర్శి చిలుక శకర్ యజమాన్యానికి వినతి పత్రం సమర్పించారు. ఇట్టి కార్మికులు ఎండనక, వాన అనక అనేక కష్ట లను అనుభవిస్తూ పనిచేస్తున్నారు. ఈ కార్మికులలో అధికంగా మహిళా కార్మికులు పనిచేస్తున్నారు కానీ ఇట్టి కార్మికులకు ఇప్పటివరకు కనీస వేతనాల జీవో ప్రకారం వేతనాలు గాని, పీఎఫ్ సౌకర్యం గాని ఈఎస్ఐ సౌకర్యం కానీ ఇట్టి కార్మికులకులేదు. ఇవి లేకపోవడం బాధాకారమైన విషయం. ఎందుకంటి రామగుండం ఎన్టీపిసి అంటేనే చట్టాలకు లోబడి కార్మికులకు రావలసిన చట్టపరమైన అన్ని హక్కులను ఇప్పించడంలో ముందుంటుంది.

**కానీ ఈ కార్మికులకు ఇవి ఇప్పించక పోవడం బాధాకర విషయం.**

ఇట్టి విషయంలో సంబంధిత కాంట్రాక్టర్లను జీవోప్రకారం వేతనాలు ఇవ్వాలని అడిగితే మేము ఇంతే ఇస్తాము ఇంతకంటే ఎక్కువ ఇవ్వలేము తక్కువ టెండర్ తీసుకున్నామని అంటున్నారు. మరియు పీఎఫ్ ఈఎస్ఐఐ ఇవ్వాలని అడిగిత పిఎప్ ఈఎస్ఐ కడుతున్నాము అని అంటున్నారే తప్ప ఎక్కడ కూడా కట్టిన దాఖలాలు లేవు. రామగుండంలో ఎన్టీపిసి యాజమాన్యం కార్మికులకు ఇవ్వవలసిన జీవో ప్రకారం వేతనాలు గాని పిఎఫ్ ఈ ఎస్ఐఐ గాని తప్పకుండా ఇవ్వాలని కాంట్రాక్టర్లను ఒత్తిడి చేసి కట్టించే విధానం కొనసాగుతోంది. కానీ ఈ కార్మికుల విషయంలో అలా జరగటం లేదు. ప్రస్తుతం ఇట్టి టెండర్లు కాలపరిమితి అయిపోవడానికి వచ్చినవి నూతన టెండర్లు వేయడానికి సిద్ధంగా ఉన్నాయి ఇట్టి టెండర్లు కార్మికులకు జి ఓ ప్రకారం వేతనాలు చెల్లించే విధంగా ఎస్టిమేషన్ సవరించి టెండర్లు పిలవవలసిందిగా కోరుతున్నాం. కావున ఇప్పటికైనా ఈ యొక్క కార్మికులకు చట్టపరంగా రావలసిన జీవో ప్రకారం వేతనాలు గాని, మరియు పిఎఫ్, ఈఎస్ఐ, అమలయ్యే విధంగా ఎన్టీపిసి యాజమాన్యం చొరవ తీసుకొని సంబంధిత కాంట్రాక్టర్ల ద్వారా ఈ యొక్క కార్మికులకు ఇప్పించి తగు న్యాయం చేయగలడని ఎన్ టీ పీ 'సీ యాజమాన్యానికి కార్మికుల తరపున ఐఎఫ్టియు యూనియన్ విజ్ఞప్తి చేస్తుందనీ అన్నారు.

## మందకృష్ణ మాదిగ క పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా సత్కరించిన కందుల సం ధ్యారాణి





**జ్యోతి నగర్ ఎన్ టి పి స జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
బిజెపి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి రామగుండం నియోజకవర్గం అసెంబ్లీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా కందుల సంధ్యారాణి గురువారం హైదరాబాదులో వారి నివాసం లో కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో భారతీయ జనతా పార్టీ ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ కార్పొరేటర్ పిడుగ కృష్ణ ముదిరాజ్. బిజెపి నాయకులు కందుల పోషం తదితరులు శుభకాంక్షలు తెలిపారు.

## సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 30:**
గ్రామంలో నెలకున్న సమస్యలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడానికి అంకిత భావంతో కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉ పాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారు. మండలంలోని కోడూరు గ్రామంలో గురువారం జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి గ్రామ శాఖ అధ్యక్షుడు శాగంటి అంజయ్య అధ్యక్షతవహించగా, రాంబాబు, జగదీష్ చందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామంలో నెలకున్న సమస్యలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్తామని, కోడూరు చెరువును గోదావరి జలాలతో నింపడానికి, కోడూరు–చీటూరు మధ్య వాగుపై బ్రిడ్జి, రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించడానికి కృషి చేసామని అన్నారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, గొరిగె భాస్కర్, జోగు గట్టయ్య, పూజారిమ దన్మోహన్, మల్లేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు లేకుండా జరిపిన పర్యావరణ ప్రజ అభిప్రాయ సేకరణ రద్దు చేయాలి

= ప్రభావిత గ్రామాల డివిజన్ ప్రజల సమక్షంలో జరుపాలి
=రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్
= ఎన్టీపీసీ ప్రజాభిప్రాయ సేకరణకు నిరసనగా అఖిల పక్ష జే.ఏ.సి ఎర్పాటు



**జ్యోతి నగర్ ఎన్ టిటిసి జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ప్రజలు లేకుండా జరిపిన పర్యావరణ ప్రజ అభిప్రాయ సేకరణ రద్దు చేయాలి... ప్రభావిత గ్రామాల డివిజన్ ప్రజల సమక్షంలో జరుపాలని రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన గురవారం ఓ ఫంక్షన్ హాల్లో ఎన్టీపీసీ ప్రజాభిప్రాయ సేకరణకు నిరసనగా అఖిల పక్ష జే.ఏ.సి ఎర్పాటు చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ... రామగుండంలో ఎన్టీపీసీ ఉత్పత్తి నుండి ఇప్పటికే వెలువడుతున్న కాలుష్యం తో ప్రజల ప్రాణాలు పోతున్నాయన్నారు. ఎన్టీపీసీ 2400 మెగావాట్ల ప్రాజెక్టు నిర్మాణం తప్పనిసరి అయుతే సోలార్ ద్వారా నిర్మాణం చేసుకోవాలన్నారు. ఎన్టీపీసీ ప్రజాభిప్రాయ సేకరణకు నిరసనగా అఖిల పక్ష జే.ఏ.సిలో బిఆర్ఎస్ పార్టీ నుండి కోరుకంటి చందర్ బిజేపి నుండి బల్మూరి అమరేందర్ రావు న్యూడెమాక్రసి ఈ.నరేష్ బిఎస్పి ఇరికిల్ల శంకరయ్య టి.డి.పి దామెదర్ రెడ్డి న్యూ ఇండియా పార్టీ జె.వి.రాజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జూపాక శ్రీనివాస్ తోకల రమేష్ పర్యావరణ పరిరక్షణ వేదిక ఉమ మహేశ్వర్ రావు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శ్రీధర్ మాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేణీ నాయకులు నారాయణదాసు మారుతి బుర్ర శంకర్ గౌడ్ పాల్గొన్నారు

## రానున్న శివరాత్రికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి- ప్రభుత్వ విప్ అడ్లూరి

**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:–**



రానున్న శివరాత్రి సందర్భంగా కోటిలింగాల గ్రామంలోని కోటేశ్వర ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు సూచించారు. కోటేశ్వర ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మెగా కంపెనీ నిర్మించబోయే బట్టలు మార్చుకునే షేడ్స్ ,టాయిలెట్స్ మరియు ఇతర నిర్మాణాలకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోనుటి శ్రీనివాస్ రావు తో కలిసి పలు అభివృద్ధి కార్యక్ర మాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అవసరం ఉన్నా సహకరిస్తానని ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ నేతల వినతి పత్రం



**హుస్నాబాద్ /సిద్దిపేట జనవరి 30(అక్షరం న్యూస్ )**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినప్పటికీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపిస్తూ హుస్నాబాద్ బి ఆర్ఎస్ నాయకులు హుస్నాబాద్ పట్టణంలోని గురువారం మహాత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోందని మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారు. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని నమ్మబలికి ఏడాదిపాటు ఊరించి,ఊరించి చివరికి 6 వేయిలు ఇస్తామని ఉసూరుమనిపించింది. చివరికి వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి రైతులను మళ్లీ అప్పుల పాలు చేసింది. ఓవైపు రైతులను, మరోవైపు మహిళలను, ఇంకోవైపు వృద్ధులు, వికలాంగులను, 2 లక్షల ఉద్యోగాలిస్తామని యువతను, ఇలా ప్రతి వర్గాన్ని నయవంచనకు గురిచేసిన ఈ కాంగ్రెస్ సర్కారుకు ఇప్పటికైనా కళ్లు తెరిపించాలని కోరారు. పేదల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని, కెసిఆర్ పాలనలో తెలంగాణలో స్వర్ణ యుగం కొనసాగిందన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడంతో పాటు, గడపగడపకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పాలనలతో విసుగు చెందారని బి ఆర్ ఎస్ నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రాజశేఖర్ ను పరామర్శించిన మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జనవరి 30 అక్షరం న్యూస్బీ**
పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాత్ పల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పటల్లో చికిత్స పొంది అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పెద్దపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పుట్ట మధూకర్ గ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# ప్రధాన డిమాండ్లు పరిష్కారం కాకుండానే ముగిసిన ఎన్టిపిసి ఎన్ బి సి సమావేశం..

## కొన్ని అంశాలపై వచ్చే మీటింగ్ లో చర్చ... ఇకనుంచి మళ్లీ కోర్ కమిటీ కోర్... పొల్యూషన్ వల్ల ఢిల్లీ వద్దన్న యూనియన్లు..



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ 14**
నెలల సుదీర్ఘ విరామం తర్వాత గురువారం న్యూఢిల్లీ సూర్య హెూటల్ లో జరిగిన ఎన్టిపిసి జాతీయ ద్వైపాక్షిత కమిటీ చర్చలో యూనియన్లు ప్రతిపాదించిన అనేక అంశాలపై చర్చ జరిగినప్పటికీ ఏ విషయం స్పష్టమైన ఒప్పందాలు ఏవి జరగలేదు. కొన్ని అంశాలపై సూత్ర పాయంగా అహంకారం తెలిపినప్పటికీ వచ్చే సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని ఇరు వర్గాలు అంగీకరించాయి. ఎన్టిపిసి డైరెక్టర్ హెచ్ఆర్ అనిల్ కుమార్ జడ్లీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాతీయ యూనియన్ల ద్వైపాక్షిత కమిటీ సభ్యులు ఐఎన్టీయూసీ తరఫున బాబర్ సలీం పాషా చంద్ర వంశీ బి ఎం ఎస్ నుంచి మల్లేశం గణేష్ సీఐటీయూ నుంచి దేవరాయ్ ఏఐటీయూసీ నుంచి సాదుద్దీన్ రానా శ్రీవత్సవ రామగుండం ఎన్టిపిసి నుంచి గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ పాల్గొన్నారు. ఢిల్లీలో కాలుష్యం ఎక్కువగా ఉన్నందువల్ల ఈసారి ఎన్బీసీ సమావేశం ఢిల్లీలో పెట్టకూడదని యూనియన్ డిమాండ్ చేశాయి. గతంలో మాదిరిగానే ముం దుగా కోర్ కమిటీ సమావేశం ఉండాలని జాతీయ నాయకుల డిమాండ్ చేశారు ఈ రెండు అంశాలు దాదాపు ఒప్పుకున్నారు. ఈసారి సమావేశంలో గుర్తింపు యూనియన్ నాయకులు అందరితో మాట్లాడిం చడం విశేషం. సంవత్సరం దాటిన తర్వాత సమావేశం ఏర్పాటు చేయడంతో అన్ని యూనియన్లు అన్ని ప్లాంట్ల నుంచి అనేక సమస్యలు వినిపించారు ప్రధానంగా ఉద్యోగుల రిక్రూట్మెంట్ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు కేవలం అవుట్సోర్సింగ్ ద్వారా ప్లాంట్ నడిపిస్తే ఎన్టిపిసి కష్టాల్లో పడుతుందని వారు అన్నారు. డబ్ల్యు జీరో నుంచి డబ్ల్యు 6 వరకు కారు అలవెన్స్ లోను ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రమోషన్



పాలసీ విషయంపై చర్చించారు భూ నిర్వాసితులకు కొత్తగా రిక్రూట్మెంట్ అయిన వారికి పదవీ విరమణ వయసు సర్వీసును ఐదేళ్లు ఉంటే చాలు మెడికల్ బెనిఫిట్ ఇవ్వాలని అన్నారు. 50 సంవత్సరాలు గిఫ్ట్ గురించి అడగగా వచ్చే నవంబర్లో 50 సంవత్సరాలు పూర్తయిన తర్వాత ఇచ్చే అవకాశం ఉందని యాజమాన్యం సూచనప్రాయంగా తెలిపినట్టు తెలుస్తోంది.

# స్థానిక ఎన్నికల కోసమే కాంగ్రెస్ ఆరాటం

## - బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 30 అక్షరం న్యూస్:** రాబోయే స్థానిక ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ ఆరాటపడుతుందని బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆరోపించారు. పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళబోలు మాటలు చెప్పి ప్రజలని మోసం చేస్తున్నారని ఇప్పుడున్న మంత్రి వర్గంలోని మంత్రులందరికి ఒక స్పష్టత లేదని ఏదో కాలయాపన చేసే పనిలో ఉన్నారని, మరి గ్రామాల్లో అర్హులకి పథకాలు అందడం లేదని కేవలం కాంగ్రెస్ కార్యర్తలకే పరిమితమవుతున్నాయని అదేవిదంగా కేంద్ర ప్రభుత్వం పేదలందరికి ఇండ్లు ఉండాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద సుమారు 2 కోట్ల ఇండ్లు కట్టియాలని భావించింది అందులో భాగంగానే మన తెలంగాణ రాష్ట్రానికి సుమారు 20 లక్షల ఇండ్లు మంజూరయ్యే అవకాశం ఉన్నందున ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం ఇస్తున్న ఇండ్లకి ఇందిరమ్మ పథకం అనే పేరు నామకరణం చేస్తూ ప్రజలని మోసం చేసే ప్రయత్నం చేస్తుంది ఇంకా రేషన్ కార్డులకి కూడా కేంద్రం ఆమోదం తెలుపడంతో ఇప్పుడు కాంగ్రెస్ ఈ ప్రస్తావన కూడా ముందుకు



తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తుంది ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని అదేవిదంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి ఇందిరమ్మ అనే పేరు పెడితే సహించబోమని, ఈ పథకాలన్నీ గ్రామాల్లో కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే పరిమితం కాకుండా అర్హులైన నిరుపేద కుటుంబాలకి అందాలని లేని పక్షాన బీజేపీ పార్టీ తరుపున తీవ్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చెప్పడతామణి అయన హెచ్చరించారు.

## స్వాతంత్ర్య అమరులకు ఘన నివాళి

### .... అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 30 అక్షరం న్యూస్**

మన దేశ స్వాతంత్ర్యం సాధన కోసం పోరాడిన సమరయోధులు, అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించినట్లు అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అమరుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జనవరి 30న అమరుల దినోత్సవం గా నిర్వహిస్తున్నామని, మన దేశ స్వాతంత్రం కోసం విరోచితంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన అనేక మంది అమర వీరులను స్మరిస్తూ 2 నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగిందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరిండెంట్ బండి ప్రకాష్, ఎడి మైన్స్ శ్రీనివాస్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, డివైఎస్ ఓ సురేష్ , డివిహెచ్ ఓ శంకర్, బీసీ వెల్ఫేర్ అధికారి రి రంగారెడ్డి, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సాయం అందించిన ఎన్ ఆర్ ఐ మిత్ర మండలి




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -30(అక్షరం న్యూస్ )**

ఇటీవల దుబాయ్ లో మరణించిన మృతుల కుటుంబాలకు ఎన్ ఆర్ ఐ మిత్ర మండలి ఆర్థిక సాయం తో పాటు బియ్యం అందచేసి వారి ఉదరాతను చాటుకున్నారు మల్లారెడ్డిపేట్ గ్రామానికి చెందిన గరికంటి అంజయ్య కుటుంబనికి 50కిలోల బియ్యం గూడెం గ్రామ వాసి తాటిపెల్లి రాజు హైదరాబాద్ లో గుండెపోటుతో మృతి చెందడని తెలువగానే వారి కుటుంబం కు 24కిలోల బియ్యం అందచేశారు గుండం దేవేందర్ దుబాయ్ లో చనిపోవడం కుటుంబ నికి రు 3000 ఆర్థిక సహాయం ఎన్ ఆర్ ఐ మిత్ర మండలి సభ్యులు అందచేశారు ఈ కార్యక్రమం లో మిత్రమండలి సభ్యులు పర్స తిరుపతి, జిల్లేల్ల భూపతి, సామాజిక కార్యకర్త జనగామ శ్రీనివాస్, వేముల సతీష్ సుంచు బాబు తదితరులు పాల్గొన్నారు

## ఎన్ టి పి సి జిల్లా పరిషత్ హై స్కూల్ లో కెరీర్ కౌన్సిలింగ్ మార్గదర్శకత్వం



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

జిల్లాలోని పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడం లో భాగముగా ఎస్ సి ఈ ఆర్ టి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కెరీర్ కౌన్సెలింగ్ మార్గ దర్శకత్వం పై గురువారము నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యన్ టీ పి సి లో ప్రారంభమైనది.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని 115 జిల్లాపరిషత్,గౌట్ మరియు వివిధ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పని చేస్తున్న యక్టివ్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు ఒకరు ఈ శిక్షణకు హాజరవుతున్నారు. శిక్షణ పొందిన యక్టివ్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు వాళ్ళ పాఠశాలలో చదువుతున్న పదవతరగతి విద్యార్థులకు పరీక్షలపై ఉన్న భయాన్ని పోగొట్టి,వాళ్లకు కెరీర్ పై అవగాహన కల్పిస్తారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి షేక్,మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య,కోర్సు కన్వీనర్ గౌర్రె జయరాజు,జిల్లా రిసోర్స్ పర్సన్ అగయ్య,మల్లేశం, అబ్జర్వర్ ప్రద్యుమ్న కుమార్ మరియు సి ఆర్ పి రా మ్ కుమార్,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కుష్టు, టిబి, లెప్రసీ వ్యాధిపై అవగాహన సదస్సు.




**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జనవరి 30, అక్షరం న్యూస్.**

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కుష్టు, టీబి,లెప్రసీ, వ్యాధులపై వైద్య బృందం అవగాహన కల్పించారు. ప్రజలను చైతన్య పరుస్తూ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించారు. వ్యాధి సంక్రమిస్తే భయపడాల్సిన అవసరం లేదని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్సలు అందిస్తున్నామని అన్ని మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వ్యాధి లక్షణాలను వివరించారు.ప్రజలందరూ సు. చి,శుభ్రత పాటిస్తే రుగ్మతలు దరి చేరవని, తెలిపారు. ఈ సందర్భంగా వ్యాధిపై ప్రమాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రుక్మిణి, ఉదయ్ కుమార్, హెచ్ ఇ ఓ అనిసుద్దీన్, మున్సిపల్ మేనేజర్ అలీమొద్దీన్,ఏ ఎన్ ఎం లు రమ, సరస్వతి, ఆశ వర్కర్లు మున్సిపల్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

## అర్జీ-3, అడ్రియాల ఏరియాలలో అమరవీరుల దినోత్సవం



**రామగిరి )పెద్దపల్లి జిల్లా) జనవరి 30 అక్షరం న్యూస్:**

జనవరి,30 అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల జి.యం. కార్యాలయ ఆవరణలో గురువారం అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులు, అధికారులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ, భరతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణత్యాగం చేసిన ఎంతో మంది త్యాగమూర్తులు, మహానుభావులు, సమరయోధులను స్మరించుకుంటూ జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి రోజున అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ప్రసాదించడానికి వారు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. కావున స్వార్ధ ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, ఐకమత్యంగా ఉంటూ, సమాజ హితం కోసం పాటు పడాలని కోరారు. లేదంటే మళ్లీ పూర్వపు స్థితికి వెళ్లే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను మన భావి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, వివిధ విభాగాధిపతులు చంద్రశేఖర్, రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, నాగేశ్వరరావు, సుధాకర్, ఐలయ్య, గుర్రం శ్రీహరి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

### -జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి-



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -30(అక్షరం న్యూస్ )**

ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు వెళ్లాలని ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు ఈ సందర్భంగా శీలం స్వామి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థలు ఎన్నికల కంటే ముందే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని, ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనతో పాటు ప్రకటించిన ఇతర సంక్షేమ, అభివృద్ధి అంశాలపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు., ఆనాడు ఎన్నికలకు వచ్చే ముందు ఇచ్చిన హామీలు మొదటి అసెంబ్లీ సెషన్స్ లోనే బీసీ సబ్ ప్లాన్ కు నిధులు మంజూరు చేస్తామని, బీసీ సంక్షేమానికి లక్ష కోట్లు కేటాయిస్థామని, బీసీ ప్రెస్ క్లబ్ లు, ఐక్యతా భవనాలు, స్టడీ సర్కిల్లు, క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని, బీసీలకు కొత్త గురుకులాలు ఏర్పాటు చేస్తామని, నవోదయ పాఠశాలలాగే బీసీలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేస్తామని, వృత్తి బజార్లు ఏర్పాటు, తెలంగాణ బీసీ సంఘం కుల వృత్తుల కార్పొరేషన్లకు విరివిగా నిధులు ఇచ్చి, పాలక మండల్లను నియమించడంతదితర ఎన్నో అంశాలను కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ పొందుపరచి వాటి ఊసే మరచిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే విధంగా బీసీలపై చిన్న చూపు చూస్తే బీసీ మేధావులను, ఉద్యోగులను, నిరుద్యోగులను, రైతులను, కార్మికులను, కర్షకులను కలుపుకొని పెద్ద మొత్తంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, కంచం నర్సింలు, పుల్లూరి శ్రీనివాస్, కోడె శ్రీనివాస్, పర్శరాములు, శేఖర్ చారి, బాలేల్లు, రాజు, మహేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 30, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వాసవి క్లబ్, వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.వాసవి మాత దేవాలయం ను శుభ్రపరిచి, మున్సిపల్ కార్మికులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి ,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శి తొడుపునూరి రాజేంద్రప్రసాద్, కోశాధికారి కొమురవెల్లి ( కేబి) శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి అల్లంకి లింగమూర్తి,పుల్లూరి రమేష్, నాయకులు పల్లాకిషన్, అల్లంకి సత్యనారాయణ, అల్లంకి నందన్న , పల్లా అశోక్, రామిడి శ్రీనివాస్ , కొమురవెల్లి శ్రీనివాస్, పల్లఅనిల్ , పల్ల సురేష్ , కొమురవెల్లి కాశీపతి, ముస్త్యాల కృష్ణమూర్తి తో పాటు పలువురు పాల్గొన్నారు, అలాగే వాసవి క్లబ్, వాసవి క్వీన్స్ క్లబ్ నుండి జిల్లా ఇంచార్జ్ ఆఫీసర్ అల్లంకి లింగమూర్తి , జిల్లా జాయింట్ సెక్రటరీ యాంసాని రమాదేవి , జిల్లా చైర్పర్సన్ జైశెటి సుమ, జోన్ చైర్పర్సన్ కాసం సత్యనారాయణ, వాసవి క్వీన్స్ అధ్యక్షురాలు పల్లా సౌమ్య , ప్రధాన కార్యదర్శి పల్లా అలేఖ్య , కోశాధికారి నాగమల్ల సంధ్య, డైరెక్టర్ అయితు మానస,రామిడి లత, పల్లా రాజమణి,వాసవి క్లబ్ అధ్యక్షులు అల్లంకి హరీష్ , ప్రధాన కార్యదర్శి రామిడి రవీందర్ , కోశాధికారి అనుగం వంశీ, ఉపాధ్యక్షులు నార్ల శ్రీనివాస్, పుల్లూరి రమేష్, తొడుపునూరి రాజేంద్రప్రసాద్, నాగమల్ల ప్రశాంత్ ,మాదూరి సందీప్, చిట్టుమల్ల వినయ్, అల్లంకి అరుణ్ ,శివనాత్రి ప్రసాద్, వాసవి క్లబ్ సభ్యులు,వనితా క్లబ్ సభ్యులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు.

## మాష్టి సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా చిన్న స్వామి. మొదటి సారిగా సంఘం ఏర్పాటు.





**పెద్దపల్లి టౌన్ జనవరి 30 అక్షరం న్యూస్**

రాష్ట్ర మాష్టి-45 కుల సంఘం అధ్యక్షునిగా పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన దంతనపల్లి చిన స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్ ఉప్పల ఫంక్షన్ లో గురువారం రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన సభ్యులతో జరిగిన సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. మొదటి సారిగా మాష్ఠి సంఘాన్ని ఏర్పాటు చేస్తూ కార్యవర్గాన్ని ఎన్నిక చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన చిన్నస్వామి తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దర్శనం వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా మహేందర్, సారయ్య, స్వామి, సురేష్, రవి ఎన్నికయ్యారు పేర్కొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు చిన్న స్వామి మాట్లాడుతూ మాష్టీ కుల హక్కుల సాధనకు సంఘం సభ్యుల సహకారంతో పోరాడుతామని హామీ ఇచ్చారు. సమావేశంలో పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



**జ్యోతి నగర్ ఎన్ టి పిసి జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సమహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని చౌరస్తాలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహత్మా గాంధీ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్ కోలిపాక సుజాత. బీసీ సెల్ అధ్యక్షులు గట్ల రమేష్ మాట్లాడుతూ. భారత దేశం స్వతంత్ర సంగ్రామంలో జాతిని జాగృతం చేస్తూ శాంతి యుత మార్గం లో ఉప్పు సత్యా గ్రహం క్విట్ ఇండియా విదేశీ వస్తూ బహిష్కరణ ఇలా అనేక పోరాటాలు శాంతి మార్గం లో దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చి నేడు జాతి పిత గా శాంతి దూత గా భారత దేశ ప్రజలచే కీర్తించ బడుతూ ప్రపంచ ప్రజలకు వారు చూపిన అహింస శాంతి మార్గం సత్య మార్గాలు ఆచరణీయం అనుసర నియం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ కార్పొరేటర్ ముస్తఫా, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సూతారి లక్ష్మన్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మక రాజేష్, కల్యాణి సింహ చలం, దాసరి సాంబ మూర్తి, చుక్కల శ్రీనివాస్, మహ్మద్, గడ్డం శేఖర్, బాబు మియా, గడ్డం శ్రీనివాస్, అడేపు రవి, నజిముద్దిన్, గుండేటి శంకర్, మాలం మదు, దశరథం, దాసరి విజయ్, అల్లి శంకర్, కీర్తి నాగరాజు, పత్యం రాజు, లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు, ఆటో డ్రైవర్లు

హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలను నడపాలి

పోలీస్ శాఖతో ,ప్రజలతో నిరంతరం ప్రత్యక్షంగా సంబంధం కలిగి ఉండేది ఆటో డ్రైవర్లే

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలి జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జనవరి.30/ అక్షరం న్యూస్**

ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు డీఎస్పీ అబ్దుల్ రెహ్మాన్ సూచనలతో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియంలో విద్యార్థినీ విద్యార్థులకు, ఆటో డ్రైవర్లతో పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముందుగా విద్యార్థులతో కలిసి అక్కడ రోడ్డు భద్రతా నియమాలను సూచిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ద్వారా దేశంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. వాహనదారులందరూ హెల్మెట్, సీట్ బెల్ట్ లు ధరించి వాహనాలను నడపాలని కోరారు. ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు





నడపడం, ఓవర్ లోడ్,రాంగ్ రూట్లో ప్రయాణించడం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ఆటో డ్రైవర్ సోదరులు కూడా ఖాకీ యూనిఫామ్ ధరించి ఈ కార్యక్రమానికి హాజరవడంతో ప్రకాశం స్టేడియం ప్రాంగణమంతా ఖాకీమయమైందని, ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగించే ప్రతి ఒక్కరూ కూడా ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖతో పాటు ప్రజలతో నిరంతరం ప్రత్యక్షంగా సంబంధం కలిగి ఉండేది ఆటో డ్రైవర్లు మాత్రమే అని, పోలీసు వారు సూచించిన నియమాలను పాటించి ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మరియు అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి బాధ్యత గల పౌరులుగా కూడా మెలగాలని కోరారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఎనిమిది వేల ఆటోలకు సంబంధించి పోలీస్ శాఖ తరఫున తయారుచేసిన స్టిక్కర్లను ఎస్పీ ఆవిష్కరించారు. ఆటో డ్రైవర్లు అందరూ కూడా తమ సమాచారంతో కూడిన స్టిక్కర్లను కచ్చితంగా అమర్చుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ



రెహమాన్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ శేషాంజనేయ స్వామి, జిల్లా రవాణాధికారి వెంకట రమణ, ట్రాఫిక్ ఎస్ఐలు నరేష్, మదార్ మరియు పట్టణ సీఐలు కరుణాకర్, రమేష్, శివ ప్రసాద్ మరియు జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి లను శాలువాలతో ఎస్పీ సత్కరించారు.

# విద్యుత్ సంస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**టీఆర్.వికే.ఎస్ క్యాలెండర్ మరియు డైరీని ఆవిష్కరించిన ఖమ్మం ఎంపీ ఆర్.ఆర్.ఆర్ , ఎమ్మెల్యే కూనంనేని**




**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.30/అక్షరం న్యూస్**

విద్యుత్ సంస్థలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేసేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని టీఆర్.వికే.ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోడూరి ప్రకాష్, రాష్ట్ర అధ్యక్షులు కె.వి జాన్సన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , ఎమ్మెల్యే కూనంనేని సాంభశివరావు కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ నందు టీఆర్.వికే.ఎస్ సంఘ 2025 సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి , సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ ముఖ్య అతిథులుగా హాజరై డైరీ మరియు క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీ మరియు ఎమ్మెల్యే కు సంఘ పక్షాన విద్యుత్ సంస్థలోని అపరిష్కృత సమస్యలైన ఈపీఎఫ్ టు జీపీఎఫ్, ఆర్టిజన్స్ కన్వర్షన్, గ్రేడ్ చేంజ్, సీనియర్ ఫోర్ మెన్ పోస్టుల మంజూరి, విద్యుత్ సంస్థ లలోని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, వ్యవసాయ, పారిశ్రామిక, గృహ విద్యుత్ అవసరాలు పెరుగుతున్నందున కొత్త పోస్ట్ లు శాంక్షన్ చేసి వాటిని భర్తీ చేయాలని, ఆర్టిజన్స్ కాకుండా మిగిలిపోయిన వారిని ఆర్టిజన్లుగా గుర్తింపు కల్పించాలని, 2011-12 సంవత్సరాలలో జె.ఎల్. ఎం గా రిక్రూట్ అయిన వారి యొక్క సీనియారిటీని కోర్టు ఉత్తర్వుల ప్రకారం సవరించాలని వారికీ రావలసిన ఎరియర్స్ ఇప్పించాలని , టిజి జెన్కోలో కారుణ్య నియామకాలలో నియమింపబడుతున్న బీటెక్ మరియు డిప్లమా కలిగి ఉన్న వారికి సబ్ ఇంజనీర్ పోస్ట్ ఇవ్వాలని వినతి పత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా రామ సహాయం రఘురామిరెడ్డి , కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ అతి త్వరలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తో సమావేశం ఏర్పాటు చేయిస్తామని, అట్టి సమావేశంలో మీ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో టీఆర్.వికే.ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోడూరి ప్రకాష్, రాష్ట్ర అధ్యక్షులు కె.వి జాన్సన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్, రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కరెంట్ రావు, రాష్ట్ర సీనియర్ అదనపు ప్రధాన కార్యదర్శి గోపాల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాలుగు కంపెనీల అధ్యక్ష,కార్యదర్శులు ,రీజినల్ ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పై హర్షం.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 30, అక్షరం న్యూస్.**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ ఆధ్వర్యంలో పట్టణం లోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంతో పాటు, ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, బ్రేడ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంద కృష్ణ మాదిగ చేసిన పోరాటాలను గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రధానం చేయడం యావత్ మాదిగ జాతికే గర్వకారణమని అన్నారు. భారత దేశ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏబిసిడి వర్గీకరణ ఆమోదించి,ఎన్నికల్లో చేసిన హామీ ను అమలు చేయాలని కోరారు. అలాగే ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే మహా ప్రదర్శన ను విజయవంతం చేయాలని,తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా మండల గ్రామాల నుండి ఇంటికో డప్పుతో తరలి రావాలని థామస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు క్యాధాసి చంద్రమౌళి, న్యాతరి ప్రభాకర్, సంకనపల్లి లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తిప్పారపు లక్ష్మణ్, ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు కనకం శంకర్, ఆరేపల్లి రాహుల్, కొమ్ము ఓదెలు, బోయిని రంజిత్, మారుపాక కిష్టయ్య, ఎదుల్ల ప్రవీణ్, సలిగంటి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 30(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర యాదవ సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా బరిగె రాజయ్య, ఉపాధ్యక్షులుగా బత్తిని శ్రీనివాస్, కార్యదర్శిగా కాల్వ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ డైరెక్టర్లుగా మర్రి దేవరాజ్, కాల్వ బిక్షపతి, పుట్ట మల్లయ్య, దాడి రాజు లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రాజయ్య మాట్లాడుతూ యాదవ కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్నికైన నూతన కమిటీ కి పలువురు అభినందనలు తెలియజేశారు.



# కార్పొరేషన్‌లో ఇకనుంచి పనులు వేగవంతం కావాలి.....

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మార్చి చివరి నాటికి పూర్తి స్థాయిలో ఆస్తిపన్ను వసూలు చేయాలి**

**నగర పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**రామగుండం కార్పొరేషన్ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**





రామగుండం కార్పొరేషన్ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరుపై పై స్థానిక సంస్థల లిఅదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతోలి కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తి పన్ను వసూలు, టౌన్ ప్లానింగ్, తదితర అంశాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి నగరంలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చే వర్షాకాలం నాటికి పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కార్పొరేషన్ పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఆస్తి పన్ను రాబోయే 2 నెలల కాలంలో మార్చి చివరి నాటికి వసూలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్ లు పూర్తి స్థాయిలో వినియోగించాలని, నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ సంబంధించి నిర్దేశిత షెడ్యూల్ ఫాలో కావాలని , రోడ్లపై ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కార్పొరేషన్లు టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా ఎక్కడైనా నిర్మాణాలు జరిగితే వెంటనే తొలగించాలని తెలిపారు.అనంతరం కలెక్టర్ శాంతి నగర్ లోని సెంటర్ డ్రై రీసెర్చ్ సెంటర్ , మేడిపల్లి డంప్ యార్డ్ ను పరిశీలించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ రామలింగు, ఎస్ఈ శివానందం, ఈఈ రామణ్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సరిపడినన్ని నీళ్లు తాగుతున్నారా?

నీరు.. జీవక్రియలకు ఎంతో అవసరం. సరిపడినన్ని నీళ్లు తాగితే మనకెదురయ్యే సగం ఆరోగ్య సమస్యలను ఇట్టే తగ్గించుకోవచ్చుట! ఇది తెలిసినా సరే..నీళ్లు తాగడానికి ఇష్టపడని వారు చాలామందే ఉంటారు. అందుకే నీళ్లు తాగడానికి కాస్త భిన్నమైన మార్గాలను వెతుక్కోవడం ద్వారా ప్రత్యేకించి వేసవిలో శరీరంలో నీటి మోతాదు తగ్గకుండా జాగ్రత్తపడచ్చు. తద్వారా ఎన్నో సమస్యల నుంచి దూరంగా ఉండే వీలుంటుంది. క్రమంలో రోజూ కొన్ని వేళల్లో నీళ్లు తాగడం తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్నారు.. ఉదయం లేవగానే తప్పనిసరిగా రెండు గ్లాసుల నీళ్లు తాగాలన్నది నిపుణుల సలహా. దీనివల్ల అన్ని అవయవాలు సక్రమంగా పని చేస్తాయి. టిఫిన్ లేదా భోజనం ఇలా ఏ ఆహారానికైనా అరగంట ముందు గ్లాసు నీళ్లు తాగాలి. దీనివల్ల జీర్ణవ్యవస్థ బాగా పనిచేస్తుంది. స్నానం చేసే ముందు ఒక గ్లాసు నీళ్లు తాగాలి. దీనివల్ల రక్తపోటు రాకుండా కాపాడుకోవచ్చు. రాత్రి పడుకోవ డానికి అరగంట ముందు ఒక గ్లాసు నీళ్లు తాగడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశాలు తక్కువట.

**అందంగా తయారుచేస్తే..**

ఏదైనా అందంగా, కంటికి ఇంపుగా ఉంటే ఆ పని ఇట్టే చేయాలనిపిస్తుంది. సాధారణంగా జిమ్‌కి వెళ్లడం ఇష్టం లేని వారికి కూడా అందమైన ట్రాక్‌సూట్ కొనుక్కుంటే దాన్ని వేసుకోవాలన్న ఆత్రుత జిమ్‌కి పరిగెత్తిస్తుంది. అలాగే అందంగా సర్దుకున్న డెస్క్ పనిలో ఉత్సాహాన్ని పెంచుతుంది. ఇదే సూత్రం నీటికి కూడా వర్తిస్తుంది. అందుకే ఒక అందమైన రంగురంగుల లేదా మీకు నచ్చిన ఆకారంలో ఉన్న బాటిల్‌ని కొనుక్కోండి. దాని నిండా నీటిని నింపి మీకు ఎదురుగా పెట్టుకోండి.



# "ప్రభుత్వ భూమిని ప్లాట్లు చేసి అమ్మేస్తున్నారు " అనే వార్త పై స్పందించిన రెవెన్యూ అధికారులు...

## అక్షరం వార్త కు స్పందన ...





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం /జనవరి 30/ అక్షరం న్యూస్ -

కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం రెవెన్యూ గ్రామం 11వ వార్డు వనందాస్ గడ్డ ప్రభుత్వ భూమిని ప్లాట్లు చేసి అమ్మేస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తగూడెం ఎమ్మార్వో స్పందించడం హర్షణీయం అని సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ అన్నారు. గురువారం ప్రభుత్వ భూమిని రెవెన్యూ శాఖ అధికారులు సందర్శించి బాధితులతో మాట్లాడటం జరిగిందని ఆయన చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలకు లోబడి వ్యవహరించాలని, గిరిజన చట్టాలను తుంగలో తొక్కే ప్రయత్నాలను మానుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ భూములను కబ్జా



చేయడం, అసైన్డ్ భూములను సైతం చట్టాలకు వ్యతిరేకంగా వెంచర్ వేయడం సరికాదన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు జోక్యం తగ్గించుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వ భూములపై కన్ను వేస్తున్న కబ్జాకోరులు తమ బుద్ధిని మార్చుకోవాలని హెచ్చరించారు. అక్రమ వెంచర్ల పై వార్త ప్రచురించిన అక్షరం దిన పత్రికకు సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు.



## హై టెన్షన్ విద్యుత్ లైన్లు మా ఊరి నుంచి నిర్మించవద్దు, గణేష్ పహాడ్ గ్రామ ప్రజల వ్యతిరేకత...



భద్రాద్రికొత్తగూడెంజిల్లా/దమ్మపేట మండలంజనవరి 30/(అక్షరం న్యూస్ ) న్యూస్:-

దమ్మపేట మండల పరిధిలోని గణేష్ పాడు నుండి నాచారం సబ్‌స్టేషన్ వరకు ఉన్నటువంటి విద్యుత్ సరఫరా వినియోగం కంటే తక్కువగా ఉండటంతో సంబంధిత విద్యుత్ అధికారులు హై టెన్షన్ కరెంట్ సప్లై ఏర్పాటు చేసే క్రమంలో స్తంభాలు వేసే విషయంలో గ్రామస్తులకు అధికారులకు వాగ్వివాదం గురువారం నెలకొంది. గణేష్ పాడు గ్రామ నడిబొడ్డు నుండి ఉన్నటువంటి రోడ్డు మార్గమున ప్రక్కన ఈ స్తంభముల నెలకొల్పుటకు గ్రామ వాస్తుల సంబంధం లేకుండా అధికారులు, గుత్తేదారులు గుంతలు తవ్వించారని ఈ విద్యుత్ లైన్ వల్ల తమకు రహదారి ఇరుకు అవ్వడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానిక ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. దీనికి సంబంధించి ఆర్ అండ్ బి అధికారులు మరియు విద్యుత్ అధికారుల మధ్య గ్రామస్తుల సమక్షంలో వాగ్వివాదం నెలకొనడంతో విద్యుత్ గుత్తేదారుకు సంబంధించినటువంటి వ్యక్తులు తాత్కాలికముగా ఈ పనులు నిలిపివేశారు.

## పోగొట్టుకున్న ఫోన్ ను అప్పగించిన చొప్పదండి పోలీసులు



చొప్పదండి /కరీంనగర్,జనవరి 30 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణ నివాసుడైన ఎలగుర్తి రాకేష్ అను అతను తన 12000 రూపాయలు విలువ గల రెడ్ మీ నోట్ 9 మొబైల్ ఫోన్ ను 2022లో పోగొట్టుకున్నాడు. అట్టివిషయం పై జూన్ 2024 లో చొప్పదండి పోలీసు వారికి పిర్యాదు చేయగా ,పోలీసు వారు సీఈఐఆర్ టెక్నాలజీ ద్వార మొబైల్ ని కనిపెట్టి జనవరి 30 వ తేదీ గురువారం రోజు ఎలగుర్తి రాకేష్ కి ఫోన్ అప్పగించినట్లు చొప్పదండి %ూ×% గొల్లపల్లి అనూష ఒక ప్రకటనలో తెలియజేసారు.

## ఆర్నకొండ జిల్లా పరిషత్ పాఠశాల లో ఘనంగా గాంధీ వర్ధంతి

చొప్పదండి/ కరీంనగర్, జనవరి 30 (అక్షరం న్యూస్ )

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్నకొండ లో జాతి పిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సమావేశానికి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కానిగంటి రాజమౌళి అధ్యక్షత వహించారు.మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ గురించి భారత దేశ స్వాతంత్ర సంగ్రామం లో గాంధీ చేసిన పోరాటం గూర్చి ఉపాధ్యాయులు, విద్యార్థులు కొనియాడారు. ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు రాజమౌళి మాట్లాడుతూ భారతదేశానికి అహింసా మార్గంలో స్వాతంత్ర్యం తెచ్చిన మొనగాడు మహాత్మా గాంధీ అని , సత్యం, అహింస అనేటివి అనేది గాంధీ యొక్క ప్రధాన ఆయుధాలు. భారతదేశం సాధన కోసం పోరాడడానికి ముందు దక్షిణాఫ్రికాలో తెల్లవారి చేత రైలు నుండి గెంటి వేయబడి నల్ల జాతీయునిగా, నల్లవారినందరిని సమకూర్చి దక్షిణాఫ్రికాలో పోరాటం చేసిన యోధుడు, ఆస్ఫూర్తిని భారత దేశంలో స్వాతంత్రం వచ్చేవరకు ఉప్పు సత్యాగ్రహం ,దండి మార్చి మొదలగు కార్యక్రమాలు ద్వారా చేసి భారతదేశానికి స్వాతంత్రం సంపాదించడంలో కొనియాడదగిన మొదటి వ్యక్తి అని, అతని అడుగుజాడలలో విద్యార్థులు నడిచి దేశానికి మంచి పేరు తేవాలని తెలిపారు, ధన, మాన, ప్రాణ భంగ మందు మాత్రమే అబద్ధాలు ఆడవచ్చు కానీ మిగతా సమయంలో అబద్ధాలు ఆడకూడదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్, హరిత, వెంకటేశ్వరరావు , శ్రీకాంత్, ఉమాదేవి, అనిత, లక్ష్మి, కిషన్, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఘనంగా గాంధీ వర్ధంతి



చొప్పదండి/ కరీంనగర్,జనవరి 30 (అక్షరం న్యూస్ )

చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి గాంధీ అహింస అనే ఆయుధంతో కూడా స్వాతంత్ర్యం సాదించుకోవచ్చని నిరూపించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. దేశంలో స్వేచ్ఛా వాయువులను ప్రసాదించిన గాంధీ ని భావితరాలకు వారి త్యాగాన్ని, వారి సందేశాన్ని అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,డీసీసీ వర్కింగ్ ప్రేజిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,నిజానపురం చందు, ముద్దం తిరుపతి, ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెక్కు బౌన్స్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష:

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం లీగల్ /జనవరి 30/ అక్షరం న్యూస్ - చెక్కు బౌన్స్ కేసులో వ్యక్తి కి జైలు శిక్ష విధిస్తూ మొదటి అదనపు జ్యుడీస్యల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ.సుచరిత గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం కు చెందిన కంభంపాటి కోటేశ్వరరావు వద్ద 2018 ఏప్రిల్ 22న సన్యాసి బస్తి కి చెందిన కడలి నరసింహ రావు 5 లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని ప్రామిసరి నోటు వ్రాయించి ఇచ్చాడు. డబ్బులు ఎన్నిసార్లు డిమాండ్ చేసినప్పటికిని డబ్బులు ఇవ్వకుండా 2019 ఏప్రిల్ 15న కడలి నరసింహ రావు తన ఖాతా నుండి చెక్కు నాలుగు లక్షల 50 వేల రూపాయలకు ఇచ్చాడని అట్టి చెక్కును ఫిర్యాదు దారుడు తన బ్యాంకు ఐఓబి కొత్తగూడెం బ్రాంచ్లో జమ చేయుటకు వేయగా అట్టి చెక్కు బౌన్స్ అయినదని లాయర్ నోటీసు ఇచ్చినప్పటికిని ఎలాంటి స్పందన లేనందున కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేశారు. కోర్టులో ఇద్దరు సాక్షుల విచారణ అనంతరము కడలి నరసింహ రావు పై నేరం రుజువు కాగా, ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం కోటేశ్వరరావుకు చెల్లించాలని తీర్పునిచ్చారు. ఫిర్యాదు దారు కంబంపాటి కోటేశ్వరరావు తరఫున సీనియర్ న్యాయవాదులు జీ.వీ.ప్రసాద్, జియా హుల్ హస్సన్, సవిత వాదించారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -30(అక్షరం న్యూస్ )

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింసను మించిన ఆయుధం ప్రపంచంలో మరేదీ లేదని మహాత్ముడు చూపిన బాటలో ప్రతీఒక్కరూ శాంతియుతంగా జీవించాలన్నారు .మహాత్మా గాంధీ సేవలు మరువలేనివని, అహింసా మార్గంలో స్వాతంత్రోద్యమాన్ని కొనసాగించిన మహనీయుడు అని కొనియాడారు.గాంధీ మహాత్మున్ని ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు .కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పాలన పై మహాత్మా గాంధీ కి వినతి పత్రం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -30(అక్షరం న్యూస్ )

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు

దేశ స్వాతంత్ర్యానికి, తద్వారా జాతి నిర్మాణానికి మహాత్మా గాంధీ అందించిన అమూల్యమైన సేవలు, చేసిన త్యాగాలు అందరికీ ఆదర్శప్రాయంఅని .

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి వినమ్ర నివాళి! ని ముస్తాబాద్ తెరాస నేతలు అర్పించారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఈరోజు తో 420 రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో..ఈరోజు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా.. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ కేటీఆర్ పిలుపు మేరకు ముస్తాబాద్ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ను ముస్తాబాద్ మండలపార్టీ మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పార్టీ శ్రేణుల తో కలసి నివాళులు అర్పించి వినతిపత్రం అందచేశారు ,420హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, ఉమ్మడి జిల్లా మాజీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా,ముస్తాబాద్ మాజీ సర్పంచ్ లు గాండ్ల సుమతి, నల్ల నర్సయ్య, మాజీ కో అప్షన్ మెంబర్ అన్వర్,మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్, ముస్తాబాద్ యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, మహిళ నాయకురాలు దబ్బేడా రేణుక బీ ఆర్ ఎస్ పా ర్టీ నాయకులు తాళ్ల రాజు, దొరగోల్ల బాలయ్య, పల్లె సత్యం గౌడ్, కోడె శ్రీనివాస్,కంచం నర్సింలు పుల్లూరి శ్రీనివాస్,గుణశేఖర్,వంగూరి దిలీప్,బద్ద వెంకటి బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డాన్ బోస్కో విద్యార్థుల.. వైజ్ఞానిక యాత్ర..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ/ 30 (అక్షరంన్యూస్)

పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ ఫాదర్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో తల్లాడ మండల పరిధిలోని అంబేద్కర్ స్థానిక డాన్ బోస్కో పాఠశాలకు చెందిన విద్యార్థులు.. గురువారం..విజ్ఞాన యాత్రలో భాగంగా.. వైరా రిజర్వాయర్, మిషన్ భగీరథ మంచినీటి పథకం, మత్స్య విత్తన కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు.. పాఠశాలలోని 7,8 తరగతుల విద్యార్థులు.. పలు విషయాలపై.. సిస్టర్ కిరణ్, మిస్ అమల విద్యార్థులకు వివరించారు.. రిజర్వాయర్ నిర్మించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా చారిత్రక విషయాలను తెలుసుకున్నారు.. మచ్చ విత్తన కేంద్రంలో కార్యాల ఇంచార్జ్ బెనర్జీ.. చేప పిల్లల ఉత్పత్తి, చేప పిల్లల ఆవశ్యకతపై వివరించారు.. ఈ సందర్భంగా విద్యార్థులు రిజర్వాయర్ పర్యటక ప్రాంతం, శ్రీ విజ్ఞాన కేంద్రం ప్రాంతాల్లో సందడిగా గడిపారు.



# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఖమ్మం టూరిజంకు బ్రాండింగ్ వచ్చేలా నూతన లోగో, ట్యాగ్ లైన్ తయారి..
- జమలాపురం వద్ద అటవీ పార్క్, కాటేజి పనులు పూర్తి చేయాలి...
- పాలేరు లేక్ వద్ద పర్యాటకులు పెరిగేలా చర్యలు చేపట్టాలి..
- పర్యాటక ప్రదేశాల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 (అక్షరంన్యూస్)

జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు.నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, పులిగుండాల ప్రాజెక్ట్, వెలుగుమట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికల గురించి, ఎకో టూరిజంపై సమీక్షలో సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాల వద్ద తలపెట్టిన అభివృద్ధి పనులు, ప్రస్తుత స్థితిగతులను వివరిస్తూ జిల్లా అటవీ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పర్యాటకంగా జిల్లా అభివృద్ధికి, ప్రత్యేకంగా ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు.

వెలుగుమట్ల అర్బన్ పార్క్ వద్ద 40 ఫీట్ల రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్కింగ్ ఏరియా ఉండాలని, లోపల ఎటువంటి ప్లాస్టిక్ అనుమతించడానికి వీలులేదని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను ప్లాస్టిక్ ఫ్రీ చేయాలని, లోపల క్యాంటీన్ లో కూడా ప్లాస్టిక్ ఉండవద్దని అన్నారు.వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో చిన్న పిల్లల ప్లే ఏరియా, బోటింగ్ ఏరియా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అన్నారు. పార్క్ లోపల రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు. పులిగొండలో క్యాంప్ సైట్ క్రియేట్ చేసుకునే విధంగా పనులు పూర్తి చేసి ఏకో టూరిజం ట్రిప్ నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.వెలుగుమట్ల అర్బన్ పార్క్, పులిగొండ పర్యాటక ప్రాంతాల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, వీటికి వచ్చే మార్గాలను వివరిస్తూ కూడా బోర్డులు ఏర్పాటు చేయాలని, విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మ్మం జిల్లా పర్యాటక ప్రాంతాలు, ఎకో టూరిజం కు బ్రాండింగ్ వచ్చేలా నూతన లోగో, ట్యాగ్ లైన్ తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

పాలేరు లేక్ వద్ద పిక్నిక్ స్పాట్ అభివృద్ధి చేయాలని, ఇక్కడ ప్రజలు అధికంగా వచ్చేలా జాతీయ రహదారి దగ్గర ప్రచార హోర్డింగులు ఏర్పాటు కావాలని అన్నారు. పాలేరు లేక్ వద్ద బోటింగ్, క్యాంటీన్, పిక్నిక్ స్పాట్, పిల్లలు ఆడుకునేందుకు ప్లే ఏరియా, బర్డ్ వాచింగ్ సౌకర్యం సిద్ధం చేయాలని, దీని నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి పర్యాటక ప్రాంతం వద్ద టాయిలెట్స్ శుభ్రంగా మెయింటేన్ చేయాలని అన్నారు. పురావస్తు శాఖ పరిధిలో ప్రదేశాలు శుభ్రంగా ఉంచుకోవాలని, అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని, సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.

ఖమ్మం ఖిల్లా వద్ద రోప్ వే నిర్మాణ పనులకు ప్రజలతో చర్చించి, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రోప్ వే కు 500 కిలోమీటర్ల దూరంలో పార్కింగ్ ఏరియాను గుర్తించాలని అన్నారు.

ఖమ్మం ఖిల్లా వద్ద పురావస్తు శాఖ సమన్వయంతో ముందుగా అవసరమైన మరమత్తులు చేపట్టి పర్యాటకులను ఆకర్షించాలని, స్కూల్ విద్యార్థులు, జర్నలిస్టులు, జిల్లా అధికారులతో ఖిల్లాకు హిస్టరీ వాక్ ప్లాన్ చేసుకోవాలని, జాఫర్ బావి వద్ద మార్చి నెలలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించేలా ప్లాన్ చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, టూరిజం జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి, ఇరిగేషన్, దేవాదాయ, అటవీ, రెవిన్యూ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 లోపు నీటి వనరుల ఆక్రమణలు గుర్తించి నివేదిక అందించాలి.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి..
- నీటి వనరుల ఆక్రమణ, భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 (అక్షరంన్యూస్)**

ఫిబ్రవరి 12 లోపు నీటి వనరుల ఆక్రమణలు గుర్తించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నీటి వనరుల ఆక్రమణ, భూసేకరణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి 45 మీటర్లకు ఒక విభాగంగా పరిగణించి వాల్ నిర్మించడానికి ఒక బే యూనిట్ అంటారని, మొత్తం 17 కిలో మీటర్ల స్ట్రెచ్ లో 345 పైగా బే యూనిట్ లుగా నిర్మించాల్సి ఉంటుందని, వీటిలో 8.5 కిలో మీటర్ వరకు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, మిగిలిన పట్టా భూమి సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.

మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ముందు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములలో పనులు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. వాల్ నిర్మాణానికి అవసరమైన పట్టా భూముల సేకరణకు పట్టాదారు వారీగా మ్యాపింగ్ చేసి వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.పట్టాదారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ భూ సేకరణ వేగవంతంగా జరిగేలా చూడాలని, రాబోయే 15 రోజులలో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. భూమి అప్పగించే కొద్ది భూ సార పరీక్షలు చేసి వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని, అవసరమైతే అదనపు బృందాలను రంగంలోకి దింపి పనులు యుద్ధ ప్రాతిపదికన చేసి జూలై వరకు రిటైనింగ్ వాల్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని నీటి వనరుల వద్ద ఆక్రమణకు గురైన భూముల వివరాలను రెవెన్యూ మ్యాప్, నీటిపారుదల మ్యాప్, టౌన్ ప్లానింగ్ రికార్డులను పరిశీలించి సమన్వయంతో గుర్తించి ఫిబ్రవరి 12 లోపు వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఇరిగేషన్, రెవిన్యూ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలు మరింత మెరుగ్గా నిర్వహించాలి..

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ
- గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని రెగ్యులర్ గా మానిటర్ చేయాలి..
- ప్రీ స్కూల్ లో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి..
- మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 (అక్షరంన్యూస్)

జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను మరింత మెరుగ్గా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో మహిళా, శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

పోషణ అభియాన్, ప్రీ స్కూల్ నిర్వహణ, అంగన్వాడీ కేంద్రాల పనితీరు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, లబ్ధిదారుల వివరాలు, అనీమియా నివారణ మొదలగు వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకొని ఖమ్మం అర్బన్, రూరల్, తిరుమలాయపాలెం, మధిర, కామేపల్లి, కల్లూరు, సత్తుపల్లి సిడిపిఓలు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాలో సంక్షేమ శాఖ పరిధిలో తక్కువ పని తీరు ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంగన్వాడీ టీచర్ల హాజరు, పనితీరును రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు.

గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకుంటున్నారా లేదా ఐరన్ మాత్రలు వేసుకుంటున్నారా అనే అంశంపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, గర్భిణీ మహిళలకు సంబంధించి ప్రతి అంశాన్ని ట్రాక్ చేసుకునేలా అంగన్వాడీ కేంద్రాల వద్ద వ్యవస్థ ఏర్పాటు చేయాలని, గర్భిణుల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, చెక్ అప్ సకాలంలో జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు.ప్రీ స్కూల్లో పిల్లల అటెండెన్స్ తగ్గకుండా చూసుకోవాలని, పిల్లల ఎదుగుదలను వంద శాతం మానిటరింగ్ చేయాలని, పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ సరఫరా అయ్యే విధంగా చూడాలని, గుడ్లు, బాలామృతం ప్లస్ కు ఎటువంటి లోటు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పోషణ లోపంతో ఎత్తు తక్కువ, బరువు తక్కువ గల పిల్లలను గుర్తించాలని, వారి కోసం నిర్దేశించిన సూపర్వైజ్డ్ సప్లిమెంట్ ఫీడింగ్ చేస్తూ, ఆ కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సకాలంలో ఓపెన్ చేయాలని, న్యూట్రిషన్, పిల్లలకు సంబంధించి వాస్తవిక పరిస్థితులు రిపోర్ట్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో నూతనంగా మంజూరు చేసిన టాయిలెట్స్, ఇతర మౌళిక వసతుల కల్పన, మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సీడీపీఓ లు, ఏసిడీపీఓలు, డిఎంసి డిహెచ్ఇడబ్ల్యు ఎస్డీ. సమ్రిన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కి జనవరి 31 చివరి తేదీ

చొప్పదండి /కరీంనగర్,జనవరి 30 (అక్షరం న్యూస్ )

రైతు భరోసా దరకాస్తుకు చివరి తేది 31-1-25 అని, కొత్తగా వచ్చిన రైతులు పాసుపుస్తకము, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్, భూమి పాస్‌బుక్ జిరాక్స్ పత్రాలు సమర్పించ గలరని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

## నిర్దేశిత సమయంలోగా టిజి ఐపాస్ దరఖాస్తులను పరిష్కరించాలి ....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- టీ-ప్రైడ్ ద్వారా 10 యూనిట్ల ఏర్పాటుకు
- 33 లక్షల 39 వేల పెట్టుబడి సబ్సిడీ..
- జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 (అక్షరంన్యూస్)

జిల్లాలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టిజి-ఐపాస్ క్రింద వచ్చిన దరఖాస్తులపై నిర్దేశిత సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించి పరిశ్రమల స్థాపన, టిజి ఐపాస్, టి - ప్రైడ్ పై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి జిల్లాలో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో టీజి ఐపాస్ విధానం అమలవుతున్న తీరును అదనపు కలెక్టర్ ఆరా తీశారు.

జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన 22 ప్రతిపాదనలలో 15 ప్రతిపాదనలకు వివిధ శాఖల వారు జారీ చేసిన అనుమతులను, తిరస్కరించిన 3 ప్రతిపాదనలను అదనపు కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న 4 ప్రతిపాదనలు సైతం తక్షణమే సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో టీ - ప్రైడ్ పథకం క్రింద నూతనంగా ఏర్పాటు చేసిన 10 ఎస్సీ, ఎస్టీ యూనిట్లకు 33 లక్షల 39 వేల 282 రూపాయల పెట్టుబడి సబ్సిడీని మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ టి. సీతారాం, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస రెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి మధుసూదన్, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోయా పంటను కొనుగోలు చేసి రైతులకు మేలు చేయాలి ఎమ్మెల్యే కాంతారావు



మద్నూర్ /జనవరి 30(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జుక్కల్ నియోజక వర్గం రైతన్నల కోసం ఎమ్మెల్యే కాంతారావు కేంద్ర వ్యవసాయా శాఖ మంత్రిని కలువడం జరిగింది. రైతన్నలు పండించిన పంట ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు అమ్ముకునే విధంగా రైతన్నలకు అండగా ఎమ్మెల్యే కాంతారావు ఉండటం గమనార్హం. మద్నూర్ కేంద్రంలో సోయా కొనుగోలు కేంద్రం మూసి ఉంచడం తో రైతన్నల యొక్క 8 వేల ఎకరాలు పంటను ఖాటా కాకపోవడం తో రైతన్నలు ఆందోళన చెందటం జరిగింది. ఎమ్మెల్యే కాంతరావు రైతన్నలకు అండగా రాష్ట్ర వ్యవసాయా శాఖ మంత్రి ని కలిసి రైతులు సిద్ధంగా ఉంచిన సోయా పంటను కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరారు. గురువారం ఢిల్లీలోని కేంద్ర వ్యవసాయా శాఖ మంత్రి వర్యులు భగీరత్ చౌదరిని మరియు వ్యవసాయా కార్యదర్శి దేవేష్ చతుర్వేది, ఐ ఏ ఎస్ గారిని కలిసి మిగిలిన సోయా పంటను కొనుగోలు చేసి రైతన్నలను ఆదుకోవాలని కోరారు. జుక్కల్ నియోజక వర్గం మద్నూర్ ఉమ్మడి మండలానికి సంబందించిన 8 వేల ఎకరాల సోయా పంట కొనుగోలు కేంద్రంలో సిద్ధంగా ఉన్నదని తెలిపారు కేంద్ర మంత్రి వర్యులు రైతుల యొక్క మిగిలిన సోయా పంట కొనుగోలు కేంద్రం తప్పకుండ ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు. ఢిల్లీలో రైతన్నలా కోసం సంబంధిత శాఖ కార్యాలయ చుట్టూ తిరుగుతూ రైతన్నల మేలు కోసం ఎమ్మెల్యే కాంతారావు కృషి చేయడం జరిగింది.ఢిల్లీలో ముఖామ్ వేసి రైతుల మేలు కోసం అధికారుల యొక్క కార్యాలయకు వెళ్లి జుక్కల్ నియోజక వర్గం రైతన్నల యొక్క పండించిన ప్రతి గింజ పంట కొనుగోలు చేసే విధంగా కృషి చేయడం జరుగుతుంది. ఎమ్మెల్యే కాంతారావు ఢిల్లీలో మాఖమ్ వేసి రైతన్నల బాగుకోసం వారి సంక్షేమం కోరాకు పాటు పడటం జరుగుతుంది. ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు ద్వారా వారి యొక్క పంటలను కొనుగోలు చేసి ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతన్నలా కోసం ఎమ్మెల్యే కాంతారావు రాష్ట్ర వ్యవసాయా శాఖ వర్యులతో పాటు కేంద్ర వ్యవసాయా మంత్రి వర్యులు వద్దకు వెళ్లి రైతుల యొక్క కష్టాలను వారికి తెలియజేసి మిగిలిన సోయా పంటను కొనుగోలు చేయాలని కోరారు. వినతి పత్రం భాగం లో ఎమ్మెల్యే కాంతారావు, మద్నూర్ సహకారా సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, డో%శీ%గ్లీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు పటేల్ పాల్గొన్నారు.

## ట్రాన్సిట్ క్యాంప్ కొరకు 1.5 ఎకరాల భూమి



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 (అక్షరంన్యూస్)

గురువారం రఘునాథపాలెంలో ట్రాన్సిట్ క్యాంప్ కొరకు 1.5 ఎకరాల భూమిని కేటాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో 141 బెటాలియన్ సి.ఆర్.పి.ఎఫ్. కమాండెంట్ నితీష్ ఠాకూర్ కు అందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, సీఆర్పీఎఫ్ అధికారులు తదితరులు ఉన్నారు.

## తల్లాడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 77వ వర్ధంతి వేడుకలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ/ 30 (అక్షరంన్యూస్)

అహింస, సత్యాగ్రహం, అనే ఆయుధాలతో స్వాతంత్రం సమగ్రామాన్ని ముందుకు నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా భారతావానికి ఆ మహనీయుడు చేసిన సేవలను స్మరించుకుంటూ..తల్లాడ లోని స్థానిక జెడ్ పి ఎస్ ఎస్ ఉన్నత పాఠశాల నందు గాంధీ విగ్రహానికి తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి, యావత్ భారత జాతికి స్వేచ్ఛ, స్వతంత్రాలు అందించిన మహోన్నమైన వ్యక్తి గాంధీ భారతదేశ ప్రజలందరూ మహాత్మా గాంధీ యొక్క సిద్ధాంతాలను పాటించి భారతదేశాన్ని

అభివృద్ధి పరిచే విధంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, బుజ్జి బాబు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి నిపుణుల బృందం పాఠశాలల సందర్శన.



ఓదెల/పెద్దపల్లి జనవరి 30(అక్షరం న్యూస్)

ఆరుగురు సభ్యులు గల జిల్లాస్థాయి ప్రత్యేక బృందం ప్రాథమిక పాఠశాలలు మరియు ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించారు పాఠశాలల్లో జరిగే ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యుమరసి విధానాన్ని పరిశీలించారు.జిల్లా నుంచి వచ్చిన బృందం అన్ని పాఠశాలలను దర్శించి ఉపాధ్యాయుల పాఠ్య బోధన విన్నారు. అలాగే పాఠశాల విద్యా సంబంధ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే ఆన్ గోయింగ్ ఆక్టివిటీస్ అన్నింటిని చెక్ చేశారు. సక్రమ పనితీరు కనబరిచి నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు అందించాలని అన్నారు.కార్యక్రమంలోమండల విద్యాధికారి వై. రమేష్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు బి.సాంబయ్య మరియు వి .పద్మ అలాగే మండల సిఆర్పిలుఓంకార్ రాజేందర్ తిరుపతి పాల్గొన్నారు

## కొలనూరు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

ఓదెల/పెద్దపల్లి జనవరి 30 (అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కొలనూరు గ్రామ

ఎస్సీ కాలనీ కమ్యూనిటీ భవనంలో గురువారం పౌర హక్కుల దినోత్సవం స్థానిక తాసిల్దార్ బి యాకన్న ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారుఈ సందర్భంగా తాసిల్దార్ యాకన్న మాట్లాడుతూ స్వేచ్ఛా సమానత్వం సోదరి భావం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ఎస్సీ ఎస్టీలకు రెండు గ్లాసుల పద్ధతిని నివారించడం ఎస్సీలను దేవాలయంలోనికి ప్రవేశించడం అదేవిధంగా అంటరానితనం నిర్మూలించడంతోపాటు విందులకు వినోదాల తారతమ్యాలు లేకుండా నిర్వహించుకోవడం కోసం ఇలాంటి సమావేశాలు దోహదపడతాయని అన్నారు చివరి వారం దళితవాడలో సమావేశం నిర్వహించుకోవడం జరుగుతుందని అదేవిధంగా ఎస్సీ ఎస్టి నిధులు సరియైన లబ్ధిదారులకు అందుతున్నా లేదా అనేది తెలుసుకోవడం కోసమే దళితవాడలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అదేవిధంగా అందరికీ సమానత్వం కలిగించే విధంగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా బాల కార్మికుల నియంత్రణ అరికట్టాలని సూచించారు ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తీసుకురావాలని తాసిల్దార్ అన్నారుఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్ పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ పోలీసు అధికారి తోపాటు అంబేద్కర్ సంఘ ప్రతినిధులు సభ్యులు మహిళలు పాల్గొన్నారు

## మాజీ సీఎం కేసీఆర్ సోదరి మరణం పట్ల గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు సంతాపం

**చీటీ నర్సింగరావు, ఉమేష్ రావులను పరామర్శించిన నేతలు**

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -30(అక్షరం న్యూస్ )ఇటీవల చీటి నర్సింగరావు, చీటి ఉమేష్ రావు ల తల్లిగారైన చీటి సకలమ్మ (మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సోదరి) మరణించడం తో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన %దీ=ూ% పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముస్తాబాద్ మండలనికి చెందిన నాయకులు పరామర్శించారు వారి కుటుంబం కు ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. వారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. పరమర్శించిన వారిలో పొన్నాల పద్మ రెడ్డి, సీనియర్ నాయకులు.. కనమెని పద్మ రెడ్డి, నక్క దాసరి రవి,ప్యాక్స్ డైరెక్టర్ సతీష్ రావు, కుంబాల మల్లారెడ్డి, జక్కుల యాదగిరి, రామలక్ష్మణ పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి సోషల్ మీడియా వారియర్స్ దాసరి విశ్వనాథం తదితరులు ఉన్నారు

# ఇసుక మాఫియా అక్రమాలకు బ్రేక్

**రికార్డులు సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశం**

ఓదెల/పెద్దపల్లి జనవరి 30(అక్షరం న్యూస్)

మానేరు నదిలో ఇసుక త్రవ్వకాలు మరియు రవాణా చట్ట విరుద్ధమని ఎన్జీటీ ఇచ్చిన తీర్పుపై స్టే కోరుతూ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపి సుప్రీం కోర్టు కీలకమైన ఆదేశాలు జారీ చేసింది. ఇసుక మాఫియా అక్రమాలకు చెక్ పెట్టే రీతిలో, స్టాక్ యార్డులలో ఇసుక నిల్వలు మరియు వాటి రవాణాకు సంబంధించిన రికార్డులన్నీ ఆరు వారాల్లోగా సుప్రీంకోర్టులో సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా కనగర్తి గ్రామానికి చెందిన ఎన్జీటీ పిటిషన్ దారు చిటికేసి సతీష్ కుమార్ మాట్లాడుతూ..మానేరు నదిలో కరీంనగర్, పెద్దపల్లి ,భూపాలపల్లి జిల్లాల పరిధిలో టిఎస్ఎండిసి ఆధ్వర్యంలో వివిధ ఇసుక రీచ్ లలో కొనసాగుతున్న ఇసుక రవాణా లెక్కలు బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పర్యావరణ చట్టాలకు విరుద్ధంగా చెక్ డ్యాముల ముసుగులో డీసిల్టేషన్ పేరుతో జరుగుతున్న అక్రమ ఇసుక త్రవ్వకాలు, రవాణాపై తాము సాగించిన న్యాయ పోరాటం ఫలితంగా ఎన్జీటీ ఇసుక క్వారీలను రద్దు చేస్తూ గత సంవత్సరం మే నెలలో సంచలన తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. అయితే మానేరు తీర ప్రాంత రైతాంగం జీవనోపాదులను



పరిరక్షించాల్సిన నూతన ప్రభుత్వం ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ కు వెళ్లి ఇసుక దందాను యధాతథంగా కొనసాగిస్తున్నదని ఆరోపించారు. అంతేకాకుండా ఎలాంటి లెక్కా పత్రం లేకుండా, ఎలాంటి నిబంధనలు పాటించకుండా మానేరులో ఇష్టారాజ్యంగా విధ్వంసం కొనసాగుతున్నదని, ప్రభుత్వ అండదండలతో ఇసుక మాఫియా గతంలో కంటే మరింత తీవ్రంగా దోపిడీకి పాల్పడుతున్నదని ఆయన ఆరోపించారు.

సుప్రీంకోర్టులో 27 జనవరి రోజున తాము చేసిన వాదనల ఫలితంగా స్టాక్ యార్డ్ ల నుండి తరలించిన ఇసుక నిల్వలకు సంబంధించిన వివరాలన్నీ ఆరు వారాల్లోగా ఉన్నత న్యాయస్థానంలో సమర్పించాలని రాష్ట్ర మైనింగ్ శాఖను సుప్రీం కోర్ట్ ఆదేశించిందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు అధికారులు ఇసుకకు సంబంధించిన లెక్కలను పారదర్శకంగా ప్రజల ముందు ప్రకటించి తమ నిజాయితీని నిరూపించుకోవాలని కోరారు.

జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జిటి)గత ప్రభుత్వ అక్రమాలకు చెంపపెట్టుగా మైనింగ్ , ఇరిగేషన్ శాఖలకు జరిమానా విధించడంతోపాటు మానేరు నదిలో జరిగిన విధ్వంసాన్ని లెక్క కట్టి గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కు జరిమానా మొత్తాన్ని జమ చేయాలని ఆదేశించగా, దానిని అమలు చేయాల్సిన ప్రస్తుత ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ కు వెళ్లి తీర్పు పై స్టే కోరడం శోచనీయమని అన్నారు.

ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇసుక మాఫియాను అడ్డుకుంటామని తనుగుల వద్ద మానేరు తీర రైతాంగ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. మానేరు తీర ప్రాంత నియోజక వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, శాసనసభ్యులు ఇసుక మాఫియాను నిలువరించి ప్రజలకు మేలు చేయాలని ఆయన సూచించారు.

సాధారణ రైతుగా తాను చేస్తున్న ఉన్నత న్యాయ పోరాటానికి పర్యావరణ వేత్తలు, మేధావులు, మానేరు తీర రైతాంగ ప్రజలు అందరూ అండగా నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# దశాబ్దాల కల సాకారమయ్యేది ఎన్నడు..??

రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి

ఓదెల/ పెద్దపల్లి జనవరి 30(అక్షరం న్యూస్)

అరవై ఏళ్లలో తెలంగాణ రాష్ట్ర కల సాకారం అయింది.. అయితే నలభై ఏళ్లుగా పోరాడుతున్నా.. కనీసం మండలాన్ని ఆ ప్రాంతం సాధించుకోలేపోవడం నిజంగా దౌర్భాగ్యకరం.. అన్ని సౌకర్యాలు, అర్హతలు ఉన్నా.. ఏళ్ల తరబడి నిరాదరణకు గురవుతున్న ప్రాంతమే పొత్కపల్లి .. ఏం తక్కువ మా గ్రామానికి.. ఎందుకు మండల కేంద్రం కావడం లేదని.. ఇక్కడి ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు..1985లో ఎన్టీ రామారావు పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా మండల వ్యవస్థ ఏర్పాటు చేసిన క్రమంలో, అనేక విశిష్టతలు ,ప్రత్యేకతలకు నిలయమైన పొత్కపల్లి సైతం మండల కేంద్రంగా ఆవిర్భవిస్తుందని ప్రజలు ఆకాంక్షించారు. అయితే అప్పటి రాజకీయ వైరుధ్యాలు, సమీకరణాల కారణంగా పొత్కపల్లిని నిరాకరించడం ప్రజల పాలిట శాపంగా మారింది. గెజిట్ లో చేర్చి, జీవో సైతం వెలువరించిన అనంతరం రద్దుచేసి ఓదెలలో మండల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఇక్కడి ప్రజల పాలిట క్రూర పరిహాసంగా మారింది. నాటినుండి ఇక్కడి ప్రజలు తమ ఆకాంక్ష నెరవేరాలని పోరాడుతూనే ఉన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వమైనా తమ ఆకాంక్షను గుర్తించి న్యాయం చేస్తుందని ఇక్కడ ప్రజలు విశ్వసిస్తున్నారు.



ప్రభుత్వం నూతన మండలాల ఏర్పాటు ప్రక్రియను ప్రజలు స్వాగతిస్తూ, పొత్కపల్లికి చెందిన విశిష్టతలను పరిగణించి, ఇక్కడ మండల కేంద్రం ఏర్పడాలని వారు కోరుతున్నారు. ఇక్కడ నిజాం కాలం నాటి నుండి రైల్వే స్టేషన్ ఉంది. రైల్వేను ఉపయోగించుకొని రైతులు తాము పండించిన మిర్చిని నాగపూర్ లాంటి మార్కెట్లలో అమ్ముకునేవారు. శాంతి భద్రతలను పర్యవేక్షించే పోలీస్ స్టేషన్, జాతీయ బ్యాంక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు శాఖలు ఉన్నాయి. ఇది 30కి పైగా గ్రామాలకు వాణిజ్య కూడలిగా కొనసాగుతున్నది. అతిపెద్ద వారసంత ఉంది. చుట్టూ 50 గ్రామాల ప్రజలకు ఏకైక వినోద కేంద్రంగా ఇక్కడ ఒకప్పుడు సినిమా థియేటర్ ఉండేది. పొత్కపల్లి 20 గ్రామాలకు పోస్టల్ కేంద్రంగా ఉంది. ప్రస్తుత ఓదెల మండలం సైతం ఇక్కడి కేంద్రంగానే పనిచేస్తుంది. రైతులకు సౌలభ్యంగా మార్కెట్ యార్డ్ నిర్మాణమై ఉంది. ఒకప్పుడు రైస్ మిల్లు, నూనె మిల్లులు చుట్టూ ఉన్న అనేక గ్రామాల ప్రజలకు కల్పతరువుగా ఉండేవి. పెద్దపల్లి పరిధిలో ఏర్పాటైన అతి ముఖ్యమైన టెలిఫోన్ ఎక్స్చేంజి ఇప్పటికీ ఉంది. చుట్టూ ఐదు గ్రామాల ప్రజలకు కేంద్రంగా ఇక్కడ విశాలమైన మైదానంతో హైస్కూల్ ఉంది. గతంలో ఇక్కడ సహకార జూనియర్ కళాశాలను సైతం నెలకొల్పారు. ఒకవైపు మానేరు నది తో ప్రకృతి రమణీయత, మరోవైపు పచ్చని పంట పొలాలు వైవిధ్యంతో కూడిన పంటలకు నిలయమైన పొత్కపల్లి గ్రామం ,మండలం కేంద్రంగా ఏర్పడితే ఇక్కడి ప్రజలకు మరింత సౌకర్యంగా, ప్రయోజనకరంగా ఉంటుంది. నూతన ప్రభుత్వం, గతంలో ఇక్కడ జరిగిన రాజకీయ తప్పిదాలను సరిదిద్దాలని , స్థానిక నాయకులు సైతం తమ రాజకీయ భావజాలాలను పక్కనపెట్టి ప్రజల 40 ఏళ్ల చిరకాల వాంఛను సాకారం చేయడానికి కృషి చేసి విజయం సాధించాలని ఆశిస్తున్నాం.

**రాగిడి మంగ శ్రీనివాసరెడ్డి, సామాజిక కార్యకర్త, జీలకుంట**

# కబ్జా గుప్పెట్లో ప్రభుత్వ స్థలం

- ప్రభుత్వ భూమి కబ్జా అయితే మాదేంపోయింది...
- దాదాపు 3500 గజాల ప్రభుత్వ స్థలం స్వాహా చేసిన ఘనులు
- స్థలం ఖరీదు మార్కెట్లో 40 కోట్లు
- గాలికి వదిలేసి చేతులెత్తేసిన రెవెన్యూ అధికారులు...
- ప్రజా ప్రతినిధులు అధికారుల అండదండలతో అంతా మా ఇష్టం అంటున్న కబ్జాదారులు....
- రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలం కాపాడే అంతవరకు ఇక వరుసగా వార్తా కథనాలు...

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 30/ అక్షరం న్యూస్ : ప్రభుత్వ భూమి కదా...మాదేం పోయింది అన్నట్టు గండిపేట్ రెవెన్యూ అధికారుల తీరు తయారైంది. ప్రభుత్వ భూముల పరిరక్షణలో యంత్రాంగం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుంది. కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు మండిపడుతున్నారు. రోజురోజుకు ప్రభుత్వ భూమి కూచించకపోతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు. ప్రధానంగా నగర శివారులో ఈ తంతు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రభుత్వ స్థలాలను కాపాడడంలో అధికారుల నిర్లక్ష్యానికి ప్రభుత్వ భూమి కబ్జా కావడమే సాక్ష్యంగా మిగులుతుందని ప్రజలు తెలుపుతున్నారు. గండిపేట్ మండల పరిధిలోని నేక్నాంపూర్ సర్వేనెంబర్ 20 లో 23.16 ఎకరాల భూమి ఉండగా అందులో 3500 గజాల స్థలం కబ్జాకు గురైనట్లు స్థానికులు తెలుపుతున్నారు. స్థానికంగా గజం సుమారు రూ.లక్ష పలుకుతున్న నేపథ్యంలో కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. ఎవరైనా ప్రశ్నించేందుకు ప్రయత్నిస్తే వారిపై దాడులు సైతం చేసేందుకు వెనకాడడం లేదని ప్రజలు వివరిస్తున్నారు. అయితే ప్రభుత్వ



స్థలాన్ని కాపాడాల్సిన అధికారులు మాత్రం తమకేం పట్టిందిలే, చూద్దాంలే అన్న విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్వే నెంబర్లలో బై నెంబర్లు వేస్తూ కొత్త కొత్త తలనొప్పులను తెచ్చి పెడుతున్నారు. అయితే ఇదంతా అధికారులు తెలిసి మౌనంగా ఉంటున్నారా తెలియక మౌనంగా ఉంటున్నారా అనేది స్థానికంగా వినిపిస్తున్న పెద్ద విమర్శ. బడ నాయకుల అండదండలు ఉన్నంతవరకు తమను ఎవరేం చేస్తారు అనే ధోరణితో కబ్జారాయుడు రెచ్చిపోతున్నారు. వీరికి స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు వెన్నుదన్నుగా నిలబడడమే ప్రధాన సమస్యగా ప్రజలు తెలుసుకున్నారు. కోట్ల రూపాయల ధరలు పలుకుతున్న భూములను కబ్జా చేసేందుకు రికార్డులను సైతం తారుమారు చేయడానికి అనేక రత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికంగా హద్దురాళ్ళు వేసిన వాటిని కనుమరుగు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతుంటే అధికారులు నిర్లక్ష్యం వహించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదంతా అధికారులు ప్రజాప్రతినిధుల ప్రోత్సాహంతోనే జరుగుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విలువైన ప్రభుత్వ కాపాడాలని కోరుతున్నారు.

### బై నెంబర్లు వేసి...

నెక్నాంపూర్ సర్వేనెంబర్ 20 లో 23.16 ఎకరాల స్థలం నుంచి ఇంతా ఇంతా స్థలాన్ని కబ్జా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో సర్వే నెంబర్లకు బై నెంబర్లు వేస్తూ కబ్జాకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఏం చేసినా మాకు ఎలాంటి ఇబ్బంది లేదు అనే విధంగా సిబ్బంది వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీని వెనుక రెవెన్యూ సిబ్బంది మౌనం ఎందుకంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏకంగా ప్రభుత్వ స్థలానికి బై నెంబర్లు వేసి కబ్జాలు చేయడం అధికారుల పనితీరుకి అద్దం పడుతుందంటూ ప్రజలు తెలుపుతున్నారు.

### గత సర్వేయర్ తప్పిదమంటూ దాటవేత...

నెక్నాంపూర్ లో జరుగుతున్న ప్రభుత్వ స్థలం కబ్జా విషయంలో అధికారులు దాటవేసేందుకే ఎక్కువగా మొగ్గ చూపుతున్నట్లు ప్రోత్సహిస్తుంది. గత సర్వేయర్ సర్వే చేపట్టగా ఎక్కడ ఎలాంటి కబ్జా కాలేదని నివేదిక ఇచ్చినట్లు అధికారులు గుర్తు చేస్తున్నారు. ఆ సర్వేను బూచిగా చూపుతూ సర్వే చేయాల్సిన పనేలేదు అన్నట్టుగా అధికారులు దాటవేస్తున్నారు. ఎక్కడ ప్రభుత్వ స్థలం కబ్జా కాలేదనే మాటని తిప్పి తిప్పి చెబుతున్నారంటూ ప్రజల సైతం వివరిస్తున్నారు.

### ప్రభుత్వ స్థలం కబ్జా కాలేదు - ఆర్ ఐ విక్రం రెడ్డి

నెక్నాంపూర్ ప్రభుత్వ స్థలంలో జరుగుతున్న కబ్జాల గురించి అడిగేందుకు అక్షరం పత్రిక ప్రతినిధి గండిపేట్ మండల తహసిల్దార్ కార్యాలయానికి వెళ్ళగా తహసిల్దార్ అందుబాటులో లేరు. దీంతో విషయం గురించి ఆర్ఐ విక్రం రెడ్డిని ప్రశ్నించగా గత సర్వేయర్ సహకారంతో ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేయించామన్నారు. అయితే సర్వేలో ప్రభుత్వ స్థలం కబ్జాకు గురికాలేదని నివేదికను అందించారని గుర్తు చేశారు.గతంలో సర్వేయర్ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా నిర్మాణాలు చేస్తున్నారు అని ఆర్ఐ విక్రమ్ తెలిపారు.



## ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -30(అక్షరం న్యూస్ )

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను వివిధ పార్టీల కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్ముని విగ్రహాలకు చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.గాంధీ మహాత్మున్ని ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలని,నవభారత నిర్మాణానికి గాంధీ మహాత్ముడి బోధనలే మార్గదర్శనీయమని అన్నారు ఈ కార్యక్రమం లో ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బంధనకల్ పాఠశాలలో పోలీసు అక్క కార్యక్రమం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -30(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం బంధన్ కల్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల యందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మండలం ఎస్పై గణేష్ ఆధ్వర్యంలో మహిళా సిబ్బంది స్వాపూర్వ ద్వారా పోలీస్ అక్క ప్రోగ్రాం నిర్వహించారు ఈ కార్యక్రమం లో విద్యార్థిని, విద్యార్థులకు సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్ టచ్ పైన అవగాహన . 100 డయల్? ప్రాధాన్యతను అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కి ఎవరైనా ఆకతాయిలు ఏడిపిస్తే షీ టీం నెంబర్ గాని ఫోన్ చేయలని వివరించారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## మహాత్మ గాంధీకి నివాళులర్పించిన బీజేఎంసీ కార్యాలయం సిబ్బంది



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 30/ అక్షరం న్యూస్ :

మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కార్పొరేషన్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్చంద్ర మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్వచ్ఛతకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి, మేనేజర్ ఈ మంజులత, డిప్యూటీ ఈ ఈ జి యాదయ్య, పలు సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పులి గుండాల ప్రాజెక్టు ఏకో టూరిజం ను ఫిబ్రవరి నుండి ప్రారంభానికి సన్నాహాలు..



అడవులను, ప్రాణ వాయువు ఇచ్చే ప్రకృతిని మనం కాపాడుకోవాలి..

తల్లాడ ఎఫ్ఆర్ ఓ జి ఉమా..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ/ 30 (అక్షరంన్యూస్)

పచ్చని అడవి, ఆహ్లాదకరమైన వాతావరణంలో కనువిందు చేస్తున్న పులి గుండాల ప్రాజెక్టును ఏకో టూరిజం ప్రాంతంగా ఫిబ్రవరి నుండి ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తల్లాడ ఎఫ్ఆర్ఓ జీ. ఉమా తెలిపారు.

పచ్చని అడవి ఆహ్లాదకరమైన వాతావరణంలో కనువిందు చేస్తున్న పులిగుండాల ప్రాజెక్టు ను, జిల్లా కలెక్టర్ ముజంమిల్ ఖాన్ సందర్శించారు, ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ ఉమా మాట్లాడుతూ ప్రాజెక్టుకు సందర్శకులు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు, ప్రాణవాయువు నిచ్చే ప్రకృతిని మనం కాపాడుకోవాలని, సందర్శకులను ఆకట్టుకునేందుకు పాలపిట్ట ఓరల్ టవర్ ఏర్పాటు చేశామని, బోటింగ్, వసతి కాటేజీలు తాగునీరు వస్తువులను కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబం పిల్లలతో సందర్శించి ఆనందంగా గడిపేలా కార్యక్రమం రూపొందిస్తున్నామన్నారు, చెరువులో సంచరించే పక్షులు పులిగుండాల చరిత్ర చెప్పే విధంగా వినూత్న కార్యక్రమాలు నిర్వాహనకు గైడ్లను అందుబాటులో ఉంచుతామన్నారు. పిల్లలకు సైక్లింగ్ ఓపెన్ చేస్తామని ఆమె తెలిపారు.



# పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్ష పదవి ఎవరికో...

**రేసులో సునీల్ రెడ్డి సంధ్యారాణి సంజీవరెడ్డి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ గత ఏడాది క్రితం వరకు పెద్దగా డిమాండ్ లేని బిజెపి జిల్లా అధ్యక్ష పదవి ఈరోజు అత్యంత ప్రాధాన్యత సంతరించుకొని డిమాండ్ తారస్థాయికి చేరుకుంది. అయితే గత ఏడాది మంథని కి చెందిన సునీల్ రెడ్డికి అధ్యక్ష పదవి కట్టబెట్టారు అసెంబ్లీ ఎన్నికల ముందు సోమర సత్యనారాయణ రాజీనామా చేయడంతో రావుల రాజేందర్ కు అధ్యక్ష పదవి కేటాయించారు. రావుల రాజేందర్ రామగుండం ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నం చేసే క్రమంలో అతని పదవి కాలం పూర్తయింది. రామగుండం ఎమ్మెల్యే టికెట్ కందుల సంధ్యారాణి కేటాయించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రామగుండంలో అత్యధిక ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచింది సంధ్యారాణి. అంతకుముందు రెండుసార్లు జెడ్పిటిసిగా ఒకసారి మండల అధ్యక్షురాలుగా ఆమెకు రాజకీయ పదవులు చేసిన అనుభవం ఉంది. ఆ సమయంలో పార్టీ పగ్గాలు ఆమెకే ఇస్తారు అనే ప్రచారం జరిగింది. అయితే అప్పటికే సీనియర్ గా ఉన్న చందుపట్ల సునీల్ రెడ్డి ఆ పదవి దక్కింది. ఏడాదికాలంగా అధ్యక్షుడిగా పనిచేసిన సునీల్ రెడ్డి పార్టీ బలోపేతానికి కృషి చేశారు అయితే నిబంధనల ప్రకారం జిల్లా అధ్యక్షుల పదవీకాలం పూర్తి కావడంతో కొత్త అధ్యక్షులు నియమించడానికి బిజెపి ఉపక్రమించింది. పార్టీ శ్రేణుల నుంచి అభిప్రాయ సేకరణ చేసింది. ఈ మేరకు మూడు పేర్లు అధిష్టానం పంపినట్టు తెలిసింది. ప్రస్తుత అధ్యక్షుడు సునీల్ రెడ్డి ఆసక్తిగా ఉండడంతో ఆయన పేరు జడ్పిటిసిగా పనిచేసి కొత్తగా పార్టీలో చేరినప్పటికీ గత ఏడాదికాలంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన పార్టీని ముందుకు తీసుకుపోవడంతో పాటు పార్లమెంటు ఎలక్షన్లో గట్టిగా పని చేసిన కందుల సంధ్యారాణి పెద్దపల్లికి చెందిన సంజీవరెడ్డి అనే యువకుడు పేర్లు అది స్థానానికి పంపగా వారిలో ఎవరికి ఈ పదవి దక్కుతుంది అనేది ఆసక్తికరంగా మారింది. గత పార్లమెంటు ఎన్నికల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన బిజెపి వచ్చే గ్రామపంచాయతీ మున్సిపాలిటీ మండల ఎన్నికల్లో మంచి ఫలితాలు రాబట్టడానికి జిల్లావ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసి పార్టీ శ్రేణులు కదిలించే నాయకులను ఎందుకు చేయడానికి అధిష్టానం సమాయత్తమవుతుంది. ప్రస్తుతం జిల్లా బిజెపి అధ్యక్ష పదవికి మంచి డిమాండ్ ఏర్పడింది. బీసీలకు పెద్దపీట వేస్తూ మహిళలకు అవకాశం ఇచ్చే ఆలోచన ఉంటే సంధ్యారాణికి ఈ పదవి దయచే అవకాశం ఉన్నట్టు సమాచారం. అయితే సునీల్ రెడ్డి ఏడాది కాలం మాత్రమే పనిచేయడంతో ఆయనను మరికొంత కాలం కొనసాగించే అవకాశం కూడా లేకపోలేదని పార్టీ వర్గాల నుంచి వినిపిస్తోంది. పెద్దపల్లి జిల్లా కేంద్రం నుంచి ఒకవేళ అవకాశం ఇస్తే సంజీవరెడ్డికే ఈ అవకాశం లభిస్తుందని కూడా అంటున్నారు.

# తర్వాత చదువుదాం.. ముందు రీల్స్ చూద్దాం

- **బానిసలుగా యువత.**
- **వ్యసనంలా రీల్స్**

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -30(అక్షరం న్యూస్ )

మద్యం, జూదం లాగే సామాజిక మాధ్యమం కూడా ఒక వ్యసనంలా మారడం ఆందోళనకర అంశం : ప్రస్తుతం సోషల్ మీడియా లో నే తెల్లారి పోతుంది... పొద్దుకుతోంది. ఏ పని చేసిన... ఏం సాధించిన.. క్షణాల్లో సోషల్ మీడియా లో పోస్టు చేయడం. లైక్ లు, కామెంట్ల తో ఎంజాయ్ చేయడం నేటి యువత కు మత్తుల పట్టుకుంది. ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్... షేర్ చాట్.... యూ ట్యూబ్.. పేరు ఏదయినా సోషల్ మీడియా నే. కొందరు ఉపయోగపడే వీడి యోలు చేస్తూ మెప్పు పొందడానికి ప్రయత్నిస్తున్నారు.. నేటి యూవత సామాజిక సాధనాలకు బానిస అవుతున్న యువత రోజంతా భోజనం లేకున్నా భరించగలుగుతున్నారు. కానీ ఐదు నిమిషాలు ఇంటర్నెట్ అందుబాటులో లేకుంటే అసహనానికి గురవుతున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎక్కడికి వెళ్లినా, ఏం చేసినా ఓ చేయి స్మార్ట్ఫోన్ పైనే ఉంటుంది. షేరింగ్ , లైక్, కామెంట్, ఈ క్షణం ఇదే ప్రపంచంగా యువత, పెద్దలు గడిపేస్తున్నారు. ఇందులో మంచికంటే చెడువైపు మొగ్గుచూపే వాటి సంఖ్య అధికంగా ఉండడమే ఆందోళన కలిగించే అంశం, రోజుకు గంట నుండి పది గంటల వరకు కాలక్షేపం చేస్తున్న వారి సంఖ్య 90శాతం వరకు ఉంది. ఈ నేపథ్యంలో యువతలో చోటుచేసుకుంటున్న సెల్ సంకెళ్లపై అక్షరం అందిస్తున్న ప్రత్యేక కథనం.....

### ప్రధాన శత్రువులుగా...

స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియా ప్రస్తుతం ఈ రెండే పిల్లల పాలిట ప్రధాన శత్రువులు. స్మార్ట్ఫోన్ వాడకం ఓ వ్యసనంలా మారిపోతోంది. దానినుంచి బయటపడలేక పిల్లలు చదువుల్లో వెనకబడిపోతున్నారు. సెల్ఫోన్ అతి వినియోగంతో ఆరోగ్యం పాడవడమే కాకుండా ఆలోచనా ధోరణి కూడా మారిపోతోంది.14 నుంచి 16 ఏళ్ల వయసు వారిలో ప్రతి వంద మంది పిల్లలకు 90 మందికి స్మార్ట్ఫోన్లు, సోషల్ మీడియా అందుబాటులో ఉన్నాయని ఇటీవల జాతీయ సర్వే సంస్థ అసర్ తన నివేదికలో వెల్లడించింది




### వికృత రూపం, విపరీత పోకడలు

సోషల్ మీడియా ఒక పదునైన ఆయుధం. సామాజికంగా ఎదగడానికి, వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకోడానికి, సొంత నైపుణ్యాల్ని పదిమందికీ పంచడానికి ఉపయోగిస్తే సోషల్ మీడియాను మించిన సాధనం మరొకటి లేనే లేదు. కానీ.. కొందరు ఆవారాగాళ్ల చేతుల్లో పడి సోషల్ మీడియా వికృత రూపం దాల్చి.. విపరీత పోకడలు పోతోంది. మిగతా ప్రొఫెషన్స్లో ప్రావీణ్యతను చాటుకోలేనివాళ్లు, ఏదోఒక పనికొచ్చే పని చెయ్యడంలో ఫెయిలైనవాళ్లు.. మేము ఉన్నామని సొసైటీలో ఫోజు కొట్టాలనుకునేవాళ్లు.. వీళ్ల మాత్రమే సోషల్ మీడియా రీల్స్ పేరుతో పేట్రేగి పోతున్నారు

### మనిషిని శాసిస్తున్నాయి

ముఖ్యంగా పిల్లలు, యువత కంప్యూటర్లు, స్మార్ట్ఫోన్ల వలలో ఇరుక్కుని యాంత్రికమైన జీవితానికి అలవాటు పడుతున్నారు. పుస్తకాలు చదివే అలవాటు కనుమరుగై.. సామాజిక మాధ్యమాలతో కాలం వెళ్లబుచ్చే సంస్కృతి నెలకొంది. కొన్నేళ్ల క్రితం విద్యాసంస్థల్లో చదివే పిల్లలు పాఠ్యాంశాలతో పాటు మానసిక వికాసం అందించే పాఠ్యేతర పుస్తకాల పట్ల సైతం ఆసక్తి చూపేవారు. ఎప్పుడైతే మనిషి అరచేతిలోకి స్మార్ట్ఫోన్ వచ్చిందో, అప్పుడు పుస్తకాలు చదివే అలవాటు కనుమరుగై-సామాజిక మాధ్యమాలతో కాలం వెళ్లబుచ్చే సంస్కృతి నెలకొంది. నేడు వాట్సాప్, ఫేస్బుక్, ట్విటర్, యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాలు మనిషిని శాసిస్తున్నాయి

### ఇంట్లో కనబడని సందడి.. :

ఉమ్మడి కుంటుంబం భారతీయుల ప్రత్యేకం. ఒకప్పుడు రాత్రి భోజనాలు అయ్యాక అంతా ఓ చోట కూర్చొని కబుర్లు చెబుకునేవారు. ఇంట్లో నలుగురు ఉన్నా ఇళ్లంతా సందడిగా కనిపించేది. ఇప్పుడు నలుగురు ఉన్న చోట కూడా మౌనం రాజ్యమేలుతుంది.



చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే ఎవరి లోకంలో వారు తెలియాడుతున్నారు. యువతకు లైక్లు, కామెంట్లు, రీల్స్ జీవితంగా మారిపోయింది

సామాజిక సాధనాలకు బానిస అవుతున్న యువత రోజంతా భోజనం లేకున్నా భరించగలుగుతున్నారు. కానీ ఐదు నిమిషాలు ఇంటర్నెట్ అందుబాటులో లేకుంటే అసహనానికి గురవుతున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. పిల్లల తల్లి తండ్రులు ఇలాంటి వాటికి పిల్లలు అలవాటు పడకుండా. ఉండేలా చూడాలని. మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు

# విజబుల్ పోలీసింగ్ తో నేరాల నియంత్రణ...

- **నిఘా వ్యవస్థను మరింత పటిష్టం..**
- **చోరి కేసుల్లో నిందుతుల కట్టడికి....**
- **చోరి సొత్తు రికవరీకి ప్రత్యేక బృందాలు..**
- **ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి, పోక్సో, పెండింగ్ కేసుల్లో విచారణ వేగవంతం....**
- **సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు..**
- **నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 (అక్షరంన్యూస్)

నేరాల నియంత్రణకు విజబుల్ పోలీసింగ్, నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గురువారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ సమీక్ష జరిపారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...బాధితులకు న్యాయం జరగాలంటే %ొ% కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నేరం జరిగిన ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని అన్నారు.



దొంగతనాల నియంత్రణ,చోరి సొత్తు రికవరీ, పాత నేరస్తుల కదలికలపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో, పట్టణాల్లో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తూ..రాత్రి గస్తీ పెంచాలన్నారు. అదేవిధంగా బస్టాండ్లలో, ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలు విజబుల్ పోలీసింగ్ అమలులో చేయాలని సూచించారు. దర్యాప్తు పూర్తయిన కేసులలో చార్జీషీట్లు ఏవిధమైన ఆలస్యం లేకుండా ఫైల్ చేసి, కోర్టు నందు విచారణ ప్రారంభం అయ్యే విధంగా ఏసీపీ లు చర్యలు తీసుకోవాలన్నారు.

అలవాటుగా నేరాలు చేసే నేరస్తులపై హిస్టరీ షీట్లను తెరచి పక్క సరిహద్దు జిల్లాల పోలీస్స్టేషన్ల అధికారులతో నిరంతరం సమాచారాన్ని పంచుకుంటూ వారి కదలికలపై నిఘా ఉంచి వారి ద్వారా భవిష్యత్లో ఎటువంటి నేరాలు జరగకుండా నివారించాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ఉపయోగం, మత్తు పదార్థాల వలన కలిగే అనార్థాల,ఆర్థిక పరమైన మోసాలపై అవగాహన కల్పించాలన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలు వేగాన్ని నియంత్రించడానికి రోడ్డుపై బారిగెట్స్ ,కోన్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు ,వాహనాల తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన అర్జీలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలన్నారు.పెండింగ్ అట్రాసిటీ కేసులు, మహిళలకు సంబంధించిన కేసులు, గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసులపై తదితర అంశాల పై సమీక్ష నిర్వహించి కేసులు సత్వర పరిష్కారం, సక్రమ విచారణ కోసం సంబంధిత దర్యాప్తు అధికారులకు సూచించారు.

సమావేశంలో అడిషనల్ డీసీపీ అ?డ్మిన్ నరేష్ కుమార్,అడిషనల్ డీసీపీ లా%డ% ఆర్డర్ ప్రసాద్ రావు, ట్రైనీ ఐపిఎస్ అధికారి రుత్విక్ సాయి, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, రవి, శ్రీనివాసులు, సర్వర్, రవిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609